PRABHATA SURYA

ప్రభాత సూర్య

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

వేల రూ.5/ - పేజీలు : 8 మంగళవారం 18 నవంబర్ సంపుటి: 01, సంచిక : 79

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## ఫ్లిప్‌కార్ట్‌లో కొనసాగుతున్న ఫిట్‌నెస్ కార్నివల్ సేల్

టెక్నాలజీ మన జీవితంలో అంతర్భాగంగా మారిన ఈ రోజుల్లో, ఆరోగ్యంపై శ్రద్ధ కూడా అదే స్థాయిలో పెరిగింది. మన ఫిట్‌నెస్‌ను, ఆరోగ్యాన్ని ఎప్పటి కప్పుడు ట్రాక్ చేసుకునేందుకు స్మార్ట్‌వాచ్‌లు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయి. అలాంటి వారి కోసమే ప్రముఖ ఈ–కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ 'ఫిట్‌నెస్ కార్నివాల్' పేరుతో ప్రత్యేక సేల్‌ను నిర్వహిస్తోంది. నవంబర్ 14న ప్రారంభమైన ఈ సేల్, నేటితో ముగియనుంది. ఈ సేల్‌లో భాగంగా ఆపిల్, సామ్‌సంగ్, గార్మిన్ వంటి టాప్ బ్రాండ్ల స్మార్ట్‌వాచ్‌లపై కనీవినీ ఎరుగని డిస్కౌంట్లను అందిస్తోంది. ౦౦౦


విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

96667 32777


ప్రభాత సూర్య

www.suryaa.news




# ఉగ్ర నెట్‌వర్క్‌కు 'మేడమ్ సర్జన్'

- ఆరు నగరాల్లో 'ఆపరేషన్ డీ–6' కుట్ర..!
- నిషేధిత జైషే మహ్మద్, అన్సార్ గజ్‌వత్ ఉల్ హింద్ ఉగ్ర సంస్థలతో సంబంధమున్న 43 ఏళ్ల 'మేడమ్ సర్జన్' షాహిన్ షాహిద్
- ఈ నెట్‌వర్క్ ఆరు నగరాలు లక్ష్యంగా డీ–6 మిషన్‌కు ప్లాన్ చేసిందని విచారణలో భాగంగా అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది.



- ఢిల్లీ పేలుడు ముష్కరులకు అమిత్‌షా వార్నింగ్
- నరేంద్ర మోదీ నాయకత్వంలో ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేసేందుకు కేంద్రం కృతనిశ్చయంతో ఉంది
- చేసిన నేరానికి కఠిన శిక్ష పడేలా చేస్తాం

# తొలుత పంచాయతీ



### మార్చిలోగా ఎన్నికలు నిర్వహించకపోతే.. రూ.3 వేల కోట్ల కేంద్ర నిధులు మురిగిపోయే ప్రమాదం

### పార్టీపరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తాం




- కోర్టుల తీర్పులు వచ్చాకే మిగతా స్థానిక సంస్థల ఎన్నికలు
- 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్–2047 గ్లోబల్ సమిట్
- 9న తెలంగాణ దార్శనిక పత్రం విడుదల
- అందెశ్రీ కుమారుడికి అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగం
- క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు
- వెల్లడించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్

పార్టీపరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి.. గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. పంచాయతీలకు వచ్చే ఏడాది మార్చి ఆఖరులోగా ఎన్నికలు నిర్వహించకపోతే.. 15వ ఆర్థిక సంఘం నుంచి రావాల్సిన రూ.3 వేల కోట్లు నిలిచిపోయే ప్రమాదమున్నందువల్ల... ఈ నిర్ణయం తీసుకున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం రాష్ట్ర మంత్రివర్గం సమావేశమైంది. ఇందులో తీసుకున్న నిర్ణయాలను మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీలతో కలిసి - మిగతా2లో

## భారత ఉన్నత విద్యకు స్వర్ణయుగం

- పరిశోధన విద్యలో అద్భుత పురోగతి
- పీహెచ్‌డీలు, ప్రచురణలు, పేటెంట్ల గణాంకాల అప్‌ట్రెండ్
- అగ్రశ్రేణి విద్యాసంస్థల్లో 60% పీహెచ్‌డీ అర్హత కలిగిన అధ్యాపకులు
- కేపీఎంజీ అధ్యయనం వెల్లడి





## షేక్ హసీనాకు మరణశిక్ష

- తీర్పు వెలువరించిన బంగ్లాదేశ్ అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్
- మాజీ హోం మంత్రి అసదుజ్జమాన్ ఖాన్‌కూ మరణశిక్ష
- విద్యార్థిసంఘాల ఉద్యమాన్ని అణిచివేసి వందల మందిని చంపేశారని ఆరోపణ
- మాజీ ఐజీ చౌదరి అబ్దుల్లా అల్‌మమూన్‌కు ఐదేళ్ల శిక్ష
- తీర్పును రాజకీయకుట్రగా అభివర్ణించిన పదవీచ్యుత ప్రధాని

# సౌదీలో మృత్యు ఘోష

### సౌదీలో ఘోర రోడ్డు ప్రమాదం.. బస్సును ఆయిల్ ట్యాంకర్ ఢీకొట్టడంతో దుర్ఘటన
### 43 మంది హైదరాబాదీ ఉమ్రా యాత్రికుల సజీవ దహనం



- మరో ఇద్దరు కర్ణాటకవాసుల మృత్యువాత
- మక్కాను సందర్శించుకుని మదీనా వెళ్తుండగా దుర్ఘటన
- మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన 18 మంది
- ఈ నెల 9న నగరం నుంచి వెళ్లిన 54 మంది
- బస్సులో మదీనాకు బయలుదేరిన 46 మంది.. ఒక్కరు మినహా మిగతా వారంతా మృత్యువాత.. ఘోర ప్రమాదంతో హైదరాబాద్‌లో విషాదం..
- ప్రధాని మోదీ, ఉప రాష్ట్రపతి, సీఎం రేవంత్ తదితర ప్రముఖుల సంతాపం
- సచివాలయంలో 79979 59754, 99129 19545 టోల్ ఫ్రీ నంబర్లతో కంట్రోల్ రూమ్.. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం
- మంత్రి అజహరుద్దీన్ నేతృత్వంలో తక్షణమే సౌదీకి అధికారుల బృందం

న్యూఢిల్లీ/న్యూఢిల్లీ:

సౌదీ అరేబియాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మక్కా, మదీనా సందర్శించుకోవాలనే తమ చిరకాల వాంఛను తీర్చుకునేందుకు హైదరాబాద్ నుంచి వెళ్లిన 45 మంది ఉమ్రా యాత్రికులు దుర్మరణం పాలయ్యారు. వీరిలో 43 మంది నగరానికే చెందిన వారు కాగా, మరో ఇద్దరు కర్ణాటకకు చెందినవారు. వీరు ప్రయాణిస్తున్న బస్సును ఆయిల్ ట్యాంకర్ ఢీకొట్టగా మంటలు చెలరేగడంతో అంతా సజీవ దహనమయ్యారు. మక్కా నుంచి మదీనా వెళ్తుండగా సోమవారం తెల్లవారుజామున మదీనాకు సమీపంలో ఈ దుర్ఘటన జరిగింది. ఉదయాన్నే అందిన పిడుగుపాటు లాంటి వార్త నగర వాసుల్ని కలచివేసింది. ఈ ప్రమాదంలో తల్లిదండ్రులు, వారి కుమారులు, కుమార్తెలు, వారి పిల్లలు సహా ఒకే కుటుంబానికి చెందిన 18 మంది మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. - మిగతా2లో

## ఐబొమ్మ ద్వారా బెట్టింగ్ యాప్‌ల ప్రచారం



- ఉచిత సినిమా ఎరతో 50లక్షల మంది డేటా తస్కరణ
- వాటిని సైబర్ నేరగాళ్లు వాడుకొనే ప్రమాదముంది
- రవి వందల కోట్లు క్రిప్టో కరెన్సీగా తరలించాడు
- మేమే పట్టుకున్నాం... ఎవరూ సహకరించలేదు: సజ్జనార్
- విలేకరుల సమావేశంలో పైరసీ వివరాల వెల్లడి
- లక్షల మంది కష్టం దోచుకున్నారు: చిరంజీవి
- ఉచితం వెనుక ప్రాణాంతక ముప్పు: రాజమౌళి
- ఐబొమ్మ, బప్పంటీవీ వెబ్‌సైట్ల మూసివేత
- సజ్జనార్‌కు పవన్ కల్యాణ్ అభినందనలు

# గంజాయి మత్తులో యువత బాలు కత్తుల








**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 17( ప్రభాత సూర్య ):** గల్లి గల్లికి గంజాయి పల్లెలకు కూడా పాకిన గంజాయి మత్తు తెలియని మత్తులో గమ్మత్తుగా తుల్లుతు చేస్తున్న పోరగాండ్ల వింత చేష్టల ఎంజాయ్. మత్తుకు అలవాటై వ్యసనంగా మారి జీవితాన్ని సర్వనాశనం చేసుకుంటున్నా యువతి యువకులు. మత్తు బతుకు చిత్తు చిత్తు అన్న సంగతి ఎందుకు మరిచిపోతున్నారో యువతరం. ఏదైతే వద్దు అంటామో దానికె ఆకర్షితులైతున్న నవ సమాజం. ఎటు పోతుందో యువతీ యువకులు ఆలోచన, ఎందుకు పక్కదారి పడుతుందో తెలియని తికమక తెలిసి తెలియని టీనేజి ప్రభావమా,పెరిగిన పరిసరాల ప్రభావమా, కాలేజీలో దోస్తుల ప్రభావమా, యువతనే టార్గెట్ చేస్తూ తన డ్రగ్స్ మాఫియాని అంచలంచలుగా పెంచుకుంటున్న డ్రగ్స్ మాఫియా ప్రభావమా..!! డ్రగ్స్ అంటే తినే ఎగ్స్ అనుకుంటున్నారో లేక చికెన్ లెగ్స్ పీస్ అనుకుంటున్నారో తింటే ఎనర్జి వస్తుందని అనుకుంటున్నారెమో తెలియదు గాని డ్రగ్స్ లేకుంటే లైఫ్లో కిక్కు లేదు మత్తు లేదు అని ఫీలవుతున్నారో....ఒకప్పుడు ప్రధాన నగరాల్లో మాత్రమే గంజాయి దొరికేది ఇప్పుడు గల్లి గల్లికి దొరుకుతుంది గంజాయి లేకుంటే బతుకులో హాయ్ లేకుండా పోయింది అనుకుంటున్నారేమో గాని హాయ్ కాదు కదా కసాయిలా తయారవుతున్నామనేది మర్చిపోతున్నరు నేటి యువతరం. మత్తు లైఫ్ ఇస్ డెత్ అన్న చీకు చింత లేకుండా ఉన్నారు నేటి నవతరం. డ్రగ్స్ అమ్మేవాడు వాడి బిజినెస్ ని విస్తరించాలనుకుంటాడు ఇంకా సంపాదించాలనుకుంటాడు కానీ మన బుద్ధి ఏమైంది ప్రభుత్వాలు కూడా ఉపేక్షించడం లేదు సహించడం లేదు అవగాహన కూడా కల్పిస్తున్నారు ఎందుకు జీవితాన్ని కోలిపోవడం ఎందుకు మంచి అలవాటును పది ఇచ్చి కొనుక్కోవాలి అలాగే చెడ్డ అలవాటును పది ఇచ్చానా వదులుకోవాలి అంటారు కానీ చెడుని పది ఇచ్చి కొనుకుంటున్నట్టు ఉంది పరిస్థితి. చెట్టంత మనిషి ప్రయోజకుడు అయ్యి కన్నోలకు చేదోడు వాదోడుగా నిలిచేది పోయి అండ దండగా ఉంటూ నీడనిచ్చేది పోయి కన్నవాళ్ళ కండ్ల ముంగట నాశనం అవుతుంటే బతుకు నడిరోడ్డు మీద దిగజారుతుంటే కన్నీళ్ల శోకసంద్రం పెట్టిస్తున్నారు యువతి యువకులు రేపటి భవితకు మార్గనిర్దేశకులు స్ఫూర్తిదాతలు కానీ గంజాయి మత్తులో తేలుతూ దృఢంగా ఉన్న శరీర దేహాన్ని అస్తిపంజరంవలే చేసుకుంటున్నారు కండలు తిరిగిన వీరులు లెక్క ఉండవలసిన దేహం లుకలుక చేసుకుంటున్నారు బంగారు భవిష్యత్తును బీటలుబారే విధంగా తయారవుతున్నారు దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉంది అనే నానుడి కి చెదలు పట్టిస్తున్నారు అలాంటి యువత మారకపోతే గంజాయి అలవాటు మానకపోతే ఉన్న ఒక్క జీవితాన్ని తనకు తానుగా నాశనం చేసుకున్న వాళ్ళం అవుతాం అందుకే యువత మేలుకో.. దేశాన్ని ఏలుకో... ఆదర్శంగా నిలిచిపో....

# గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి ఉరి వేస్తున్న మోడీ ప్రభుత్వం

**అదే బాటలో ప్రయాణం చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ**

**భువనగిరి, నవంబర్ 17(ప్రభాత సూర్య):** కేవైసీ డిజిటలైజేషన్ పేరుతో 27 లక్షల మంది ఉపాధి హామీ కూలీలను తొలగించడం మంటే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడవటమే కాకుండా ఉరియడమేనని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో చట్టానికి తూట్లు పొడిచి దరఖాస్తు చేసుకున్న ఏ ఒక్కరికి కూడా నూతన జాబు కాడు ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వ విధానాన్నే అమలు చేస్తుందని విమర్శించారు. సోమవారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించినారు ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని మోడీ ప్రభుత్వం ఉత్తివేయాలని కుట్రలో భాగంగా ఉపాధి హామీ మౌలిక చట్టానికే కొర్రీలు పెడుతూ కూలీలకు 100 పని పెట్టే బాధ్యతనుండి తప్పుకోవాలని చూస్తున్నదని అన్నారు. అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి నేషనల్ మొబైల్ మోనిటర్ రింగ్ సిస్టం తీసుకొచ్చి ఆధార్ కార్డు, ఉపాధి జాబ్ కార్డు, మండల కేంద్రంలో బ్యాంకు ఎకౌంటు లింకు పేరుతో పేర్లు సరిగా లేవని ఇప్పటికే లక్షల జాబు కార్డులను తొలగించిందని అన్నారు. ఒకపక్క గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకులను క్లబ్ పేరుతో మూసివేశారని మరోపక్క ఆధార్ కార్డులు కూడా చాలామందికి జనరేట్ కాలేదని వచ్చిన కార్డులలో పేర్లు తప్పులు సరి చేసుకోవడానికి ఆధార్ సెంటర్లు అందుబాటులో లేకపోవడం వంటి వాటి గురించి ప్రభుత్వం మాట్లాడ కుండ అనుసంధానం చేస్తే ఎట్లా అని ప్రశ్నించారు. పని ప్రదేశంలో రెండుసార్లు ఫోటోలు ఉదయం సాయంత్రం ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని నిబంధన తెచ్చింది కానీ ఆచరణలో అటవీ ప్రాంతాలు, మారుమూల గ్రామాలు ఇంటర్నెట్ సౌకర్యమే లేదని ఉపాధి సిబ్బందికి కంప్యూటర్ నెట్ సౌకర్యం వంటి కనీస సౌకర్యాలు కూడా అందుబాటులో లేవని ఫలితంగా పనికి వచ్చినా కూలీలను ఆన్లైన్లో అప్లోడ్ చేయకపోవడం వలన కూలీలు పనికి రావడం లేదని అబద్ధపు ప్రచారం వేతనాలు చెల్లించాలని చట్టం చెప్తుంటే సంవత్సరాల తరబడి వేతనాలను కేంద్ర ప్రభుత్వం పెండింగ్లో పెట్టిందని అన్నారు. ఉపాధి హామీ పనికి పోతే కూలీ సరిగా పడదని, వారం వారం డబ్బులు రావు అనే ఒక అభద్రత భావం ప్రజల్లో పెరిగిందని చెప్పారు. ఇలాంటి విధానాలతో ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలనే కుట్రలు చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా నూతనంగా దరఖాస్తు చేసుకున్న వారికి, ఒకే



కుటుంబంలో ఉమ్మడి జాబ్ కార్డులు ఉన్నవారు వేరువేరుగా మార్చాలని దరఖాస్తు పెట్టుకుంటే వాటిని అధికారులు తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వము ఇందిరమ్మ ఆత్మీయ పరోస తీసుకొచ్చింది కాబట్టి నూతన జాబు కార్డులను ఇవ్వమని గ్రామాలలో చెబుతున్నారని ఒక అనాజిపురం గ్రామంలోనే రెండు వందల మందికి పైగా వ్యవసాయ కూలీలు నూతన జాబు కార్డుల కోసం ఎదురుచూస్తున్నారని వారందరికీ తక్షణమే జాబ్ కార్డులు ఇవ్వాలని నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేష్ , సిపిఎం సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్ , శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేష్ ,నాయకులు బొల్లెపల్లి స్వామి, పిట్టల వెంకటేష్, గంగాదరి బాన్ ప్రకాష్ , యండి. రపీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నంలో మధ్యాహ్న భోజన రాష్ట్ర 4వ మహాసభలు ప్రారంభం










**?10,000 వేతనం అమలు చేయాలని సిఐటియు డిమాండ్**

**ఇబ్రహీంపట్నం, ప్రభాత సూర్య నవంబర్ 17:** మధ్యాహ్న భోజన కార్మికుల హక్కుల సాధన కోసం సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్న మధ్యాహ్న భోజన రాష్ట్ర 4వ మహాసభలు సోమవారం ఇబ్రహీంపట్నం ఎన్ ఆర్ గార్డెన్లో భారీ ఎత్తున ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్తో ఇబ్రహీంపట్నం మార్కెట్ యార్డ్ నుంచి ఎన్ ఆర్ గార్డెన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. సమావేశంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి. రమ, రాష్ట్ర అధ్యక్షురాలు ఎలామోని స్వప్న తదితరులు మాట్లాడారు. వారు మాట్లాడుతూ "మధ్యాహ్న భోజన కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా 25 వేల పాఠశాలల్లో 24 లక్షల మంది పేద విద్యార్థులకు భోజనం వండి పెడుతున్నారు. కానీ ఇప్పటికీ కనీస వేతనాలు, పిఎఫ్ ఈ ఎస్ఐ, ఉద్యోగ భద్రత వంటి మౌలిక సౌకర్యాలు లభించడం లేదు," అని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరల దృష్ట్యా కేటాయించిన బడ్జెట్ సరిపోక కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా ఈ పథకంలో 26 లక్షల మంది, తెలంగాణలో 54,021 మంది కార్మికులు పేద, దళిత, గిరిజన పిల్లలకు సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. అయినప్పటికీ కేంద్ర బిజెపి ప్రభుత్వం బడ్జెట్ కోతలు విధించడం, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేయడం కార్మికుల జీవనాన్ని మరింత కష్టతరం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా కార్మికులను ఐక్యం చేసి మరింత ఉధృతమైన పోరాటాన్ని చేపడతాం," అని రాష్ట్ర నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పద్మశ్రీ, నాయకులు శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి చంద్రమోహన్, జిల్లా అధ్యక్షులు జె. రుద్రకుమార్, జిల్లా కోశాధికారి జి. కవిత, ఉపాధ్యక్షులు కిషన్, జెగదీశ్, పెంటయ్య, సహాయ సభ్యులు ఈ. నర్సింహా, టీ. నర్సింహా, పి. జెగన్, పి. కృష్ణ, చందునాయక్, సత్యనారాయణ, శ్రీను, బాలమణి, బుగ్గ రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ స్కూల్లో ఎంపికైన లిస్టును ప్రకటించాలి కలెక్టర్ కు వినతి

**నల్గొండ నవంబర్ 16 ప్రభాత సూర్య** నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కనగల్ మండలం బోయినపల్లి గ్రామస్తుల నిరుద్యోగులు కలెక్టర్ కి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. ఈ సందర్భంగా మేము అనగా కనగాల మండలం బోయినపల్లి గ్రామస్తుల నిరుద్యోగుల మహిళలు. బోయినపల్లి ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ అశోక్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటనకు 8 మంది మహిళ అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఈ దరఖాస్తులో ఉన్న ఎస్సీ, బీసీ వర్గానికి చెందిన మహిళలు ఉన్నత చదువులు చదివి పేజీ డిగ్రీ బీఈడీలు టెట్ క్వాలిఫై అయిన వారు ఉన్నప్పటికీ వీటిని పరిగణలోకి తీసుకోకుండా ఎంపిక చేశారు. ఇట్టి విషయంపై ఎంఈఓ ప్రధానోపాధ్యాయులు అని అడగగా బాధ్యతరహితంగా సమాధానం ఇస్తున్నారు. మీరు డిఇఓ కార్యాలయానికి వెళ్లి కనుక్కోండి మమ్ములను అడగొద్దు అని అంటున్నారు. ఒకవేళ ఎంపిక జరిగినట్లయితే ఏ అర్హత బట్టి ఏ సామాజిక వర్గానికి ఎన్ని ఇచ్చారు తెలుపాలని కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. దీనిపై కలెక్టర్ న్యాయ విచారణ జరిపించి న్యాయమైన నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు.



# నవీన్ యాదవ్ గెలుపు పై హర్షం వ్యక్తం చేసిన

**: హత్నూర మండల మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు రాజేందర్**



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 17:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు పై హత్నూర మండల మాజీ ఎంపీటీసీల ఫోరంఅధ్యక్షుడు రాజేందర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విజయం కాంగ్రెస్ పార్టీ విజయమని ఆయన అన్నారు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల ప్రతి ఫలాలు ప్రజలకు అందుతున్నటువంటి తరుణంలో ఈ గెలుపు చరిత్ర మైందన్నారు, జూబ్లీహిల్స్ ప్రజలకు ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి నెరవేర్చుకునేందుకు గాను కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించారని ఆయన తెలిపారు, ఈ ఉప ఎన్నికల్లో కృషి చేసినటువంటి నాయకులకు ప్రతి ఒక్క కార్యకర్తకు సామాన్య ప్రజానీకానికి ఓటర్ మహాసేనులందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# నేడు జరిగే పాదయాత్రని విజయవంతం చేయండి

**నాయి బ్రాహ్మణ జన జాగృతి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శికిలమెట్ల ప్రభాకర్**



**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 17(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నాయిబ్రాహ్మణ జన జాగృతి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శికిలమెట్ల ప్రభాకర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ... నాయి బ్రాహ్మణ డిమాండ్ల సాధనకై నాయి బ్రాహ్మణ జన జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పునంతల బాలకృష్ణ ఆధ్వర్యంలో. మంగళవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ ఎల్బీనగర్ చౌరస్తాలో శ్రీకాంతాచారి విగ్రహం నుండి పెద్ద ఎత్తున ట్యాంక్ బండ్ దగ్గర భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగే పాదయాత్రలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నాయి బ్రాహ్మణులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారం కొరకై పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా క్షౌర వృత్తిలోని కార్పొరేట్ శక్తులు ప్రవేశించి మా బ్రతుకుతెరువుపై దెబ్బతీస్తుందన్నారు. ప్రభుత్వం క్షౌరశాలల ఏర్పాటుకు 5 లక్షల నుండి 10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసే నామినేటెడ్ పదవుల్లో బీసీ వర్గాల్లో అత్యంత వెనుకబడిన నాయి బ్రాహ్మణులకు అధిక ప్రాధాన్యమిచ్చి సామాజిక న్యాయం పాటించాలన్నారు. మన నాయి బ్రాహ్మణులు రాజకీయంగా, విద్య, ఉపాధి రంగాల్లో మన జాతిని చైతన్యపరిచేందుకు నాయి బ్రాహ్మణ జన జాగృతి యుద్ధానికి సిద్ధమై మన సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు నిర్వహించే ఇట్టి పాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శికిలమెట్ల శ్రీనివాస్, దోమలపల్లి కిరణ్ కుమార్, ఎస్.స్వామి, శికిలమెట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండలో లక్ష్మీ నృసింహ స్వామి తిరు కళ్యాణ మహొత్సవం

**శ్రీ పల్ రెడ్డి మంజుల రెడ్డి**



**నల్గొండ నవంబర్ 16 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణం దేవరకొండ రోడ్డు గల సిద్ధార్థ కాలనీ శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో శ్రీ పల్ రెడ్డి మంజులా రెడ్డి రామానుజ దాసి, భగవాన్ స్వామి గారి ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణ సామూహిక లక్ష్మీ నృసింహ స్వామి తిరు కళ్యాణ మహొత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడారు లక్ష్మీనరసింహ ఆశీస్సులతో పట్టణ ప్రజలు, ఆయుషారోగ్యాలతో, పాడి పశు సంపదలతో పిల్ల పాపలతో, ఉండాలని ఆ దేవుని కృప కటాక్షం, చల్లని చూపులు ఎల్లవేళలా ఈ రాష్ట్ర ప్రజలపై ఉండాలని కోరారు

# గ్రామ బుక్ కీపర్ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి వినతి - 12 సంఘాల సభ్యులు



**నల్గొండ నవంబర్ 16 ప్రభాత సూర్య** నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా మూడవ వాడు కేశరాజు పల్లి మహిళా సంఘాల సభ్యులు కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు లింగంపల్లి వాహిని గ్రామ బుక్ కీపర్ కేశరాజు పల్లి 12 సంఘాల పేరు మీద మరియు నల్గొండ ఐసిఐసిఐ బ్యాంక్ ఫీల్డ్ అసిస్టెంట్ లతో మహేష్,,కృష్ణ లతో కలిసి 1.50 కోట్లు స్వా చేశారు. మా సంతకాలు ఫోర్జరీ, ఫోటోలు మార్ఫింగ్ మరియు పాతవి చేసి మా సంఘం మీద రుణం తీసుకున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. 1.50 కోట్ల రికవరీ చేయించి మమ్ములను మరియు మా కుటుంబ సభ్యులను రక్షించాలని కోరారు కార్యక్రమంలో పాపమ్మ, రెహానా, మంగమ్మ సంధ్యారాణి ధనమ్మ సత్తమ్మ కలమ్మ స్వప్న పార్వతమ్మ మమతా లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు క్రీడలతో మానసిక ఉల్లాసం

**పిల్లలకు వినోదం కోసం ప్లే జోన్ లు ఏర్పాటు**

**బీఎస్ రెడ్డి నగర్ లో వి వన్ కిడ్స్ ఇండోర్ ప్లే జోన్ ప్రారంభం**

**తుర్కయంజాల్, నవంబర్ 17, ప్రభాత సూర్య:** ఒకప్పుడు బాల్యమంటే చిన్నారులు ఆటపాటలతో గడిపేవారు.కానీ ఇప్పుడు ఎంతసేపు చదువులు ట్యూషన్ల పేరుతోనే సరిపెడుతున్నారు తల్లిదండ్రులు.చిన్నారులకు శారీరక శ్రమ లేకపోవడంతో పలు అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు. అందుకే పిల్లలకు ఫిట్నెస్ పెంపొందించడం కోసం నగరాల్లో పలు రకాల ప్లేస్‌లు అందుబాటులోకి వస్తున్నాయి.బీ ఎన్ రెడ్డి నగర్ నగరంలో ఉన్నటువంటి ఈ ప్లే జోన్ కు నిత్యం ఎంతో మంది వస్తున్నారు.వేసవిలో యువత ఆడుకోవడానికి ఈ ప్లే జోన్ ఎంతో ఉపయోగపడుతుంది. బీ ఎన్ రెడ్డి నగర్ నగరంలోని విశాల్ మార్ట్ పక్క భవనంలో వి వన్ కిడ్స్ ప్లే జోన్ పేరుతో నాలుగో ఫ్లోర్ లో ఈ ప్లే జోన్ ను ఏర్పాటు చేశారు.బీఎస్ రెడ్డి నగర్ లో ఇలాంటి ప్లే జోన్ లు లేకపోవడంతో పిల్లలకు ఇది ఉపయోగపడుతుందని నిర్వాహకులు కళ్ళు విక్రమ్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ దీనిని ఏర్పాటు చేసి నాలుగు రోజుకు కావస్తుందన్నారు.అందులో చిన్నారులకు స్లైడ్స్, బల్ పూల్స్, క్లైమ్బింగ్ బాల్, రోప్ బ్రిడ్జి, బాస్కెట్ బాల్, గన్ బాల్ ఇలా పలు రకాల గేమ్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. ఇందులో గంటకు ఆక్టివ్ జోన్ కు రూ.250 చార్జీ చేస్తున్నారు. అదనంగా మరో గంట ఆడుకోవాలనుకునే వారికి రూ.200 గా చార్జీ చేస్తున్నారు. పాఠశాల నుండి వచ్చే విద్యార్థులకు తక్కువ రేటుకు ఇస్తామని అన్నారు. అలాంటి వారికి ప్రత్యేక ప్యాకేజీ కల్పిస్తున్నారు. సమయం దొరికిందంటే చాలు పిల్లలు స్మార్ట్ ఫోన్స్ ను వదలడం లేదు. ఎంతోమంది ఫోన్స్ కు అలవాటు పడుతున్నారు.అలాంటి వాటికి దూరంగా ఉండేందుకు ఈ ప్లే జోన్స్ ఎంతో దోహదపడతాయి.నగరంలో పలు రకాల ప్లే జోన్స్ ఉన్నప్పటికీ వాటితో పోల్చుకుంటే ఇది



చాలా పెద్దది. ఇందులో ఎక్కడా లేనటువంటి గేమ్స్ అందుబాటులో ఉంటాయి.ఇక్కడికి వచ్చినవారు వీటిని చూసి హర్షం వ్యక్తం చేస్తున్నారు.మరిన్ని వివరాలు కోసం 91778 16575 ఈ నంబర్ కు సంప్రదించాలని ఆయన కోరారు.

# కేసులు దాడులు కాదు గ్రామీణ ఆరోగ్య వ్యవస్థను గుర్తించండి.

**కరోనాకాలం నుంచి ఇప్పటివరకు గ్రామీణ ప్రజల బాటలో నడుస్తున్న ఆర్.ఎం.పి లు పి.ఎం.పీ లు.**

**వందల కుటుంబాలను రోడ్డుమీదకు ఈడ్చుతున్న అధికారుల దాడులు.**

**తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఉక్కుల అశోక్.**




**నల్గొండ-రంగా రెడ్డి , నవంబర్ 17( ప్రభాత సూర్య):** తెలంగాణ ఆరోగ్య వ్యవస్థ ప్రస్తుతం ఒక విచిత్రమైన పరిస్థితిలో ఉందని,ఒక వైపు ం ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిర్లక్ష్య వైద్యం, మందుల కొరత, సిబ్బంది కొరతతో కొట్టుమిట్టాడుతుండగా మరో వైపు ం గ్రామీణ ప్రాంతాల్లో దశాబ్దాలుగా ప్రజలకు దగ్గరగా ఉండి ప్రాథమిక చికిత్స అందిస్తున్న ఆర్ఎంపి పిఎంపీలపై అకస్మాత్తుగా కేసులు, దాడులు జరుగుతుండటం ప్రజల్లో ఆగ్రహం కలిగిస్తోందనీ. ఏదో ఒక సంఘటనను చూపించి, మొత్తం వ్యవస్థను నిందించడం న్యాయమా అని తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఉక్కుల అశోక్ మండిపడ్డారు. జగద్గిరిగుట్ట ధన్వంతరి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ధన్వంతరి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఉక్కుల అశోక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్ఎంపి పి.ఎం.పి ల వ్యవస్థను రూపుమాపాలని లక్ష్యంతో సాగుతున్న దాడులు వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల 17 మంది పిల్లలకు ఇంజక్షన్ వికటించిన ఘటన ప్రభుత్వం ఆసుపత్రుల్లో 'వాస్తవ చిత్రం కాదా అని, నాగార్జునసాగర్ ప్రభుత్వాసుపత్రిలో ఇటీవల జరిగిన ఘటన రాష్ట్రాన్ని కుదిపేసిందనీ. జ్వరంతో వచ్చిన చిన్నారులకు సిస్టమాటిక్ చెకప్ లేకుండానే ఇచ్చిన ఇంజెక్షన్లు అరగంటకే తీవ్ర ప్రతికూల ప్రభావం చూపాయి.వాంతులు విరోచనాలుఅధిక జ్వరం కొందరికి ఆక్సిజన్ స్థాయిలు పడిపోవడం కండరాలు బిగుసుకుపోవడంఇలా ఒకేసారి 17 మంది చిన్నారులు ప్రాణాపాయానికి చేరుకున్నారనీ, రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలో రొటీన్ చెకప్' 7 నెలల గర్భిణి పంతంగి మానసను ' పేరుతో ఆరోగ్య కేంద్రం తీసుకెళ్లిన కుటుంబ సభ్యులకు ఎదురైన పరిస్థితి అర్హత ఉన్న వైద్యుల వల్లే కదా జరిగిందని ప్రజలు తిరగ బడ్డారనీ గుర్తుచేశారు. కరోనాకాలంలో ప్రభుత్వ యంత్రాంగం మూగబోయినప్పుడు గ్రామీణ వైద్యులే ప్రజలతో ఉన్నారనీ,2020%-%2022 కరోనా మహమ్మారి కాలాన్ని మర్చిపోవడం ప్రజలకు అసాధ్యమని,ఆ రోజుల్లో ప్రభుత్వ ఆసుపత్రులు నిండిపోయాయి,డాక్టర్లు చాలావరకు అందుబాటులో ఉండలేదు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఫీజులు ఆకాశమంత ఎత్తుకెళ్లాయి. పల్లెల్లోకి ప్రభుత్వ ఆరోగ్య సిబ్బంది చేరే అవకాశం చాలా తక్కువ, ఆ సమయంలో ఆర్ఎంపిపీఎంపీ లే పల్లెలలో ప్రజల బాటలో నడిచారు. కరోనా కాలంలో ఆర్ఎంపి పిఎంపీలు చేసిన సేవలు గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి జ్వరం ఉన్న వారిని గుర్తించారు.ఔషధాలు అందించారు. ఆక్సిజన్ లెవల్స్ చెక్ చేశారు.వెంటిలేషన్ అవసరమైన వారిని అందుబాటులో నిలిచారు. ప్రజలు భయంతో వణికిన సమయంలో మానసిక ధైర్యం ఇచ్చారు.గర్భిణులు, వృద్ధులకు అవసరమైన సపోర్ట్ అందించారు.అది వైద్యం మాత్రమే కాదు అది సేవ అది మనిషితనం అది బాధ్యత.ఇప్పుడు ఆ సేవలను మర్చిపోయి ం కేసులు పెట్టడం న్యాయమా? ఇటీవలి జరిగిన కొన్ని సంఘటనలను కారణంగా చూపిస్తూ ఒకేసారి ఆర్ఎంపి పిఎంపీలపై దాడులు, కేసులు, దౌర్జన్య చర్యలు కొనసాగించడంపై గ్రామీణ ప్రజలే అసహనం వ్యక్తం చేస్తున్నారు."డాక్టర్ అందుబాటులో లేకపోతే మా పిల్లలకు ప్రాథమిక చికిత్స ఎవరిని అడగాలి?""గ్రామంలో ఒక రాత్రి అత్యవసరం వస్తే ఎవరిని పిలవాలి?""వైద్యం అందించే వారు లేని సమయంలో ఇళ్లకే వచ్చి సేవ చేసిన వారిని ఇప్పుడు నేరస్తులుగా ఎందుకు చూపిస్తున్నారు? అని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ఆరోగ్య వ్యవస్థకు ఆర్ఎంపి పీఎంపీ లు వెన్నెముక గా ఉన్నారని అన్నారు. ఒక పల్లెలో 300 400 కుటుంబాలు ఉంటే అక్కడ ప్రభుత్వ వైద్యుడు నెలలో 3 4సార్లు మాత్రమే కనిపించే పరిస్థితి.కానీ ఆర్ఎంపి పీఎంపీ?ఎప్పుడైనా అందుబాటులో ఫోన్ చేస్తే వెంటనే వచ్చే వారు. ప్రాథమిక చికిత్సలో అనుభవం ఉన్న వారు.ప్రజల ఆరోగ్య పరిస్థితులను బాగా తెలిసిన వారు.ఈ స్థాయిలో గ్రామానికి దగ్గరగా ఉన్న వైద్య సేవ ఎవరు అందిస్తున్నారనీ ప్రశ్నించారు.గ్రామీణ ఆరోగ్య వ్యవస్థ 60 భారం ఆర్ఎంపి పిఎంపీలే మోస్తున్నారనీ వారిపై దాడులు వందల కుటుంబాలను రోడ్డుపైకి ఈడుస్తున్నాయనీ ,వారి పిల్లల చదువులు, లోన్లు, జీవనాధారం పూర్తిగా ప్రమాదంలో పడుతుందనీ ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు,ప్రజా ప్రారంభించి ం వారిని ఆరోగ్య వ్యవస్థలో భాగం చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి నవీన్ కుమార్, ధన్వంతరి సంఘం అధ్యక్షుడు వంగూరి విష్ణు, గోవర్ధన్, నాగభూషణం, ధన్వంతరి సంఘం నాయకులు , సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కల్లుగీత కార్మిక సంఘం నూతన జిల్లా కమిటీ ఎన్నిక

**పభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 17:** సంగారెడ్డిలోజరిగిన కల్లుగీత కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభలను సంగారెడ్డి లో నిర్వహించారు ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సభను ఉద్దేశించి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈ సభను ఉద్దేశించిఆశన్న గౌడ్, రమేష్ గౌడ్ మాట్లాడుతూ. జిల్లాలోని కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గౌడ కులస్తుల సంక్షేమం కోసం గీత కార్మికుల ఉపాధి కోసం కృషి చేస్తామని. అన్నారు. ఈ ఒక్క మాహసభలలో పది తీర్మానాలను ఆమోదించుకోవడం జరిగింది 1)జిల్లాలో ఉన్న అన్ని కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘాలకు ఈత, తాటి చెట్ల పెంపకం కోసం ప్రభుత్వం 5 ఎకరాల భూమి ఇవ్వాలని లేనిచో కొని ఇవ్వాలని,2) ప్రతి గ్రామంలో గౌడ కమ్యూనిటీ భవనం నూతన కల్లుషాపులు ఏర్పాటు చేసుకోవడానికి నిధులు మంజూరు చేయాలి 3)జిల్లా కేంద్రంలో మండల కేంద్రాలలో నీరా కేంద్రాలు పెట్టుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని,4) కల్లుగీత కార్పొరేషన్ బడ్జెట్లో 5000 కోట్లు కేటాయించి గౌడ సంక్షేమానికి గీత కార్మికుల ఉపాధికి ఖర్చు చేయాలి, 5)రైతు బీమా తరహాలోనే కల్లుగీత కార్మికులందరికీ ఎలాంటి షరతులు లేకుండా బీమా సౌకర్యం కల్పించాలి,6) గీత కార్మికులందరికీ ద్విచక్ర వాహనాలను మంజూరు చేయాలని 7) అక్రమ మద్యం బెల్టు షాపులను అరికట్టాలి 8) జిల్లాలో ఈత తాటి చెట్ల నరికివేతకు అనుమతులు ఇవ్వద్దని,9) అరులైన గీత కార్మికులందరికీ టిసిఎస్ లో సభ్యత్వం,టి ఎస్ టి లైసెన్సులను మంజూరు చేయాలి ,బీసీ కార్పొరేషన్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న గౌడ యువజన సంఘాలకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి10) ఉద్యోగ , స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలి ఈ యొక్క తీర్మానాలపై రాబోయే రోజులలో పోరాడుతామని వారు తెలిపారు. జిల్లా కమిటీలో ఈ క్రింది వారిని ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా జంగన్న గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడిగా అంజా గౌడ్, జిల్లా కార్యదర్శిగా ప్రసాద్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులుగా శ్రీనివాస్ గౌడ్, కృష్ణ గౌడ్, రామ గౌడ్, నాగరాజుగౌడ్, రవి గౌడ్, నవీన్ గౌడ్, యాదగౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, రంగా గౌడ్, నరసింహ గౌడ్, సత్య గౌడ్, భూమా గౌడ్, లక్ష్మా గౌడ్, శేఖర్ గౌడ్, మల్లేశం గౌడ్, సుభాష్ గౌడ్, బాలా గౌడ్, యాద గౌడ్ లను ఈ మహాసభలలో ఎన్నుకున్నట్లు అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు. కల్లుగీత కార్మిక సంఘం నూతన జిల్లా కమిటీ ఎన్నిక ప్రభాత

సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 17: సంగారెడ్డిలోజరిగిన కల్లుగీత కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభలను సంగారెడ్డి లో నిర్వహించారు ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సభను ఉద్దేశించి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈ సభను ఉద్దేశించిఆశన్న గౌడ్, రమేష్ గౌడ్ మాట్లాడుతూ. జిల్లాలోని కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గౌడ కులస్తుల సంక్షేమం కోసం గీత కార్మికుల ఉపాధి కోసం కృషి చేస్తామని. అన్నారు. ఈ ఒక్క మాహసభలలో పది తీర్మానాలను ఆమోదించుకోవడం జరిగింది 1)జిల్లాలో ఉన్న అన్ని కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘాలకు ఈత, తాటి చెట్ల పెంపకం కోసం ప్రభుత్వం 5 ఎకరాల భూమి ఇవ్వాలని లేనిచో కొని ఇవ్వాలని,2) ప్రతి గ్రామంలో గౌడ కమ్యూనిటీ భవనం నూతన కల్లుషాపులు ఏర్పాటు చేసుకోవడానికి నిధులు మంజూరు చేయాలి 3)జిల్లా కేంద్రంలో మండల కేంద్రాలలో నీరా కేంద్రాలు పెట్టుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని,4) కల్లుగీత కార్పొరేషన్ బడ్జెట్లో 5000 కోట్లు కేటాయించి గౌడ సంక్షేమానికి గీత కార్మికుల ఉపాధికి ఖర్చు చేయాలి, 5)రైతు బీమా తరహాలోనే కల్లుగీత కార్మికులందరికీ ఎలాంటి షరతులు లేకుండా బీమా సౌకర్యం కల్పించాలి,6) గీత కార్మికులందరికీ ద్విచక్ర వాహనాలను మంజూరు చేయాలని 7) అక్రమ మద్యం బెల్టు షాపులను అరికట్టాలి 8) జిల్లాలో ఈత తాటి చెట్ల నరికివేతకు అనుమతులు ఇవ్వద్దని,9) అరులైన గీత కార్మికులందరికీ టిసిఎస్ లో సభ్యత్వం,టి ఎస్ టి లైసెన్సులను మంజూరు చేయాలి ,బీసీ కార్పొరేషన్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న గౌడ యువజన సంఘాలకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి10) ఉద్యోగ , స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలి ఈ యొక్క తీర్మానాలపై రాబోయే రోజులలో పోరాడుతామని వారు తెలిపారు. జిల్లా కమిటీలో ఈ క్రింది వారిని ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా జంగన్న గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడిగా అంజా గౌడ్, జిల్లా కార్యదర్శిగా ప్రసాద్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులుగా శ్రీనివాస్ గౌడ్, కృష్ణ గౌడ్, రామ గౌడ్, నాగరాజుగౌడ్, రవి గౌడ్, నవీన్ గౌడ్, యాదగౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, రంగా గౌడ్, నరసింహ గౌడ్, సత్య గౌడ్, భూమా గౌడ్, లక్ష్మా గౌడ్, శేఖర్ గౌడ్, మల్లేశం గౌడ్, సుభాష్ గౌడ్, బాలా గౌడ్,





యాద గౌడ్ లను ఈ మహాసభలలో ఎన్నుకున్నట్లు అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు.

## వి ఎల్ మార్కెటింగ్ ఏజెన్సీని రద్దు చేయాలని కలెక్టర్ కి వినతి

**బీసీ రాజ్యాధికార సమితి**




**నల్గొండ నవంబర్ 16 ప్రభాత సూర్య** నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ సోమవారం ప్రజావాణిలో భాగంగా పగిడి జీడయ్య యాదవ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, కర్నాటి యాదగిరి బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షులు కలెక్టర్ కి వినతి పత్రం అందజేసి మాట్లాడారు నల్గొండ జిల్లా బీసీ గురుకులాలో నోటిఫికేషన్ ఇవ్వకుండా కనీసం దరఖాస్తులు స్వీకరించకుండా, జిల్లా కలెక్టర్ ద్వారా ఎంపిక చేయబడిన ఔట్సోర్సింగ్ ఏజెన్సీ పక్కనపెట్టి హైదరాబాదులోని వి ఎల్ మార్కెటింగ్ ఏజెన్సీ ద్వారా ప్రభుత్వ నిబంధనలను వ్యతిరేకంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలను ధిక్కరించి ల్యాబ్ అటెండర్, అటెండర్, వాచ్ మెన్, స్వీపర్, డాటా ఎంట్రీ ఆపరేటర్, ఉద్యోగాలను డైరెక్ట్ గా రిక్రూట్ చేస్తున్నారు కావున నిబంధనలకు విరుద్ధంగా రిక్రూట్ చేస్తున్న అవుట్సోర్సింగ్ ఉద్యోగాలను తొలగించాలని కోరారు.

## 72వ అఖిల భారత సహకార సంఘం మహొత్సవాలు



**తుర్కయంజాల్, నవంబర్ 17, ప్రభాత సూర్య:** తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం లిమిటెడ్‌లో 72వ అఖిల భారత సహకార మహొత్సవాల సందర్భంగా తుర్కయంజాల సోసైటీలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టీజీ క్యాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం వైస్ చైర్మన్ కొత్త రామ్ రెడ్డి, సంఘం సభ్యులు వంగేటి లక్ష్మారెడ్డి, సామ సంజీవరెడ్డి, జక్కా కృష్ణారెడ్డి, సామ సత్యనారాయణ రెడ్డి, శీలం లక్ష్మమ్మ, చాపల యాదగిరి, సొసైటీ సెక్రటరీ రాందాస్ గౌడ్, సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండలో లక్ష్మీ నృసింహ స్వామి తిరు కళ్యాణ మహొత్సవం


**శ్రీ వెంకటేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ దండ నారాయణరెడ్డి**



**నల్గొండ నవంబర్ 16 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణం దేవరకొండ రోడ్డు గల సిద్ధార్థ కాలనీ శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో శ్రీ పల్ రెడ్డి మంజులా రెడ్డి రామానుజ దాసి గారి మరియు శ్రీ వెంకటేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ దండ నారాయణరెడ్డి మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణ సామూహిక లక్ష్మీ నృసింహ స్వామి తిరు కళ్యాణ మహొత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడారు లక్ష్మీనరసింహ ఆశీస్సులతో పట్టణ ప్రజలు, ఆయుషారోగ్యాలతో, పాడి పశు సంపదలతో పిల్ల పాపలతో, ఉండాలని ఆ దేవుని కృప కటాక్షం, చల్లని చూపులు ఎల్లవేళలా ఈ రాష్ట్ర ప్రజలపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉజ్జయిని మల్లారావు, సత్యనారాయణ రెడ్డి, దయాకర్ రెడ్డి, శారదమ్మ, రోజా, కాలనీవాసులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరిలో టిఆర్ఎస్ ( డి )పార్టీ ప్రజా చైతన్య పాదయాత్ర

**-టిఆర్ఎస్ ( డి) రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ**



**ఖమ్మం( సూర్య ప్రతినిధి )** తెలంగాణలో టిఆర్ఎస్ (డి) పార్టీ ప్రజా చైతన్య పాదయాత్రను ఫిబ్రవరి మొదటి వారం నుండి ప్రారంభిస్తున్నామని రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ ప్రకటనలో తెలియజేశారు. తెలంగాణలో ఉద్యమకారుల సమస్యలు తెలుసుకోవడానికి అమరులైన 1300 మంది కుటుంబాలను నేరుగా కలుసుకొని ఆ కుటుంబ కష్టనష్టాలను తెలుసుకోవడానికి నష్టపోయిన తెలంగాణ రైతాంగం యొక్క బాధలను తెలుసుకోవడానికి సంక్షేమము లేక బాధపడుతున్న మహిళలను నేరుగా కలుసుకుంటూ పెన్షన్ సరిగా అందక బాధపడుతున్న వృద్ధులను వికలాంగులను వితంతువులను కలుస్తూ సామాజిక తెలంగాణ ముఖ్య ఉద్దేశంగా బహుజనవాదాన్ని బలపరిచే విధంగా టిఆర్ఎస్ (డి) ప్రజా చైతన్య పాదయాత్ర ముందుకు కొనసాగుతుందని టిఆర్ఎస్ ( డి) పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు.అదే విధంగా మొన్న జరిగిన జూబ్లీహిల్స్ ఎన్నికల్లో అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ తెలంగాణ 31 జిల్లాల నుండి తన కేడర్ను మొత్తం సమీకరించుకొని పోరాటం చేశాయి. పెద్దగా అనుకున్నంత ఫలితాలు సాధించలేకపోయాయి. నాలుగు లక్షల ఓటర్లు ఉంటే కేవలం రెండు లక్షల ఓటర్లు మాత్రమే బయటకు వచ్చి ఓటు వేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు స్వచ్ఛందంగా బయటకు రాని పరిస్థితుల్లో ఎలక్షన్స్ జరుగుతుండడం మంచి పరిణామం కాదు. తెలంగాణలో వర్గ విభేదాలతో బిజెపి ఎప్పటికీ అధికారంలోకి రాలేదు. ఇప్పటికీ సంక్షేమాన్ని అభివృద్ధిని ముందుకు తీసుకుపోలేక వర్గ విభేదాలతో కాంగ్రెస్ వచ్చే 2029 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చే అవకాశం లేదు.బిఆర్ ఎస్ కుటుంబ తగాదాలతో అవినీతితో కొట్టుమిట్టాడుతుంది. కేసిఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత బయటకు వచ్చి కుటుంబ సభ్యులతో పాటు బిఆర్ఎస్ అవినీతిపై పోరాటం చేస్తుండడంతో తెలంగాణలో టిఆర్ఎస్ (డి) ప్రత్యామ్నాయ పార్టీగా ఎదుగుతూ తెలంగాణలో అధికారంలోకి వస్తుందని రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు కుమ్మరి బాలరాజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూణేమ్ సీతక్క వర్షా కృష్ణ రావుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రేక్షకులను అలరించిన నాట్యతోరణం..

**ఐదురకాల నృత్యరీతులు.. జుగల్‌బందీ**
**కరతాళ ధ్వనులతో నిండిపోయిన శిల్పకళావేదిక..**

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** ఒకటి కాదు.. రెండు కాదు.. ఐదు రకాల నృత్య రీతులతో పాటు జుగల్‌బందీని కూడా కలగలిపి ప్రదర్శించిన నాట్యాలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గత ఐదు సంవత్సరాలుగా అమృత కల్చరల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ నృత్యపండుగ.. హైటెక్ సిటీలోని శిల్పకళావేదికలో ఆదివారం నగరవాసులను అలరించింది. సాయంత్రం 4 గంటల నుంచి దాదాపు రెండున్నర గంటల పాటు భరతనాట్యం, కూచిపూడి, కథక్, మోహినీఅట్టం, ఒడిస్సీ, జుగల్‌బందీ రీతులను పలువురు నర్తకులు, నర్తకీమణులు ప్రదర్శించారు. 40 మందికి పైగా నాట్యకారులంతా అత్యంత హృద్యమైన రీతుల్లో నాట్యభంగిమలు చూపించడంతో శిల్పకళావేదిక మొత్తం కరతాళధ్వనులతో నిండిపోయింది. ఈ సందర్భంగా అమృత కల్చరల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రాజేష్ పగడాల మాట్లాడుతూ అశేష ప్రేక్షకాదరణ వల్లే మేం నాట్యతోరణం కార్యక్రమాన్ని ఇన్నేళ్లుగా హైదరాబాద్ నగరం లో నిర్వహించగలుగుతున్నాం. ఇది మాకు మరో మైలురాయి. ఇన్నాళ్ల పాటు చేసిన ప్రయత్నాలు, ఎన్నో రాత్రులు చేసిన కృషి, రిహార్సల్స్, ప్రణాళిక.. ఇవన్నీ కలిపి గుదిగుచ్చిన మాలగానే ఈ నాట్యతోరణం రూపొందింది. అందుకే.. మీ అందరికీ మహాశయులందరినీ మా ఐదో వార్షిక కార్యక్రమం నాట్యతోరణానికి సాదరంగా ఆహ్వానం పలుకుతున్నాం. ఈ రోజు మేం చూపిస్తున్నది కేవలం నాట్యాలు మాత్రమే కాదు.. ఐదేళ్ల నిబద్ధత, ఎదుగుదల, సమిష్టి విజయాలు. మేం తొలిసారి నాట్యతోరణాన్ని రూపొందించినప్పుడు మా లక్ష్యం మీద మాకు చాలా స్పష్టత ఉంది. ఇది కేవలం మరో నృత్య కార్యక్రమంగా మిగిలిపోకూడదని, మన సంప్రదాయాన్ని గౌరవించే వేదికగా ఉండాలని, విభిన్న కళారూపాలను ఒక చోటుకు తీసుకురావాలని, యువ నృత్యకళాకారులు తగిన గౌరవాన్ని పొంది తమ ప్రతిభను కనబర్చడానికి ఒక వేదిక ఇవ్వాలని భావించాం, సాధించాం. ఒక ఆలోచనతో కూడిన ప్రయోజనాన్ని.. అత్యంత ప్రభావం చూపగల ఒక సంస్థగా మారిస్తే అదే అమృత కల్చరల్ ట్రస్ట్ అయ్యింది" అన్నారు. అమృత కల్చరల్ ట్రస్ట్ ట్రస్టీ భార్గవి పగడాల మాట్లాడుతూ, "ఈ ఐదేళ్లలో మేం 700 మందికి పైగా యువ నృత్యకారులు, ఏడు రకాల నృత్యరీతులకు అవకాశం కల్పించాం. ప్రతియేటా 50కి పైగా నృత్య పాఠశాలలు, 25 మందికి పైగా విశిష్ట గురువులు మా వేదికను, మా లక్ష్యాన్ని నమ్ముతున్నారు. ఈ కొత్త అధ్యాయంలోకి అడుగుపెడుతున్న అమృత కల్చరల్ ట్రస్టు.. తన లక్ష్యంపై దృష్టి కేంద్రీకరించి, ఎంతో ఉత్సాహంగా ముందడుగు వేస్తోంది. రాబోయే ఐదేళ్లలో మరిన్ని నగరాల్లో, మరిన్ని పాఠశాలల్లో, మరింత మంది యువ కళాకారులకు అవకాశం కల్పించాలన్నది మా లక్ష్యం. సంప్రదాయ నృత్యకళపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికీ ఒక వేదిక కల్పిస్తాం. ప్రతియేటా కేవలం నృత్య కార్యక్రమాలే కాక వర్క్‌షాప్‌లు, మాస్టర్ క్లాస్‌లు, శిక్షణ కార్యక్రమాలు, ఏడాదంతా నేర్చుకునే అవకాశాలు అందిస్తాం. స్కాలర్‌షిప్‌లు, మెంటార్‌షిప్‌ల ద్వారా యువ కళాకారులకు తమ కళా ప్రయాణంలో మద్దతు అనుబంధంతో మరింత ప్రభావం చూపే కార్యక్రమాలు నిర్వహిస్తాం. నాట్య తోరణాన్ని ఒక జాతీయ సాంస్కృతిక గుర్తింపుగా మారుస్తాం. యువ కళాకారులకు దేశంలోనే అత్యంత గౌరవప్రదమైన వేదికపై తమ కళను ప్రదర్శించే అవకాశం ఇస్తాం. ఐదేళ్ల క్రితం తొలిసారి మేం నాట్యతోరణం నిర్వహించిన రోజు ఇప్పటికీ గుర్తుంది. ఒక చిన్న బృందం



ఎంతో ఉత్సాహంతో ఆరోజు ముందుకొచ్చింది. అప్పటికి పెద్ద వేదిక లేదు, వందలమంది నృత్యకారులు లేరు. ఉన్నదంతా రెట్టించిన ఉత్సాహం, మా మీద మాకు నమ్మకమే. ఇప్పుడు గౌరవనీయులైన గురువుల చేతుల్లో రూపొందిన కొత్తతరం కళాకారులు, ఇన్ని వందల మంది ప్రేక్షకుల ఆదరణ, తమ ప్రతిభను ఆత్మవిశ్వాసంతో ప్రదర్శించడానికి సిద్దంగా ఉన్న యువ కళాకారులు, తమ పిల్లల ఎదుగుదలను చూసి ఆనందబాష్పాలు రాలుస్తున్న తల్లిదండ్రులు, నాట్యతోరణానికి అపార మద్దతు ఇస్తున్న ఇంతమంది పెద్దలు అందరూ మాతో ఉన్నారు. మీ ఆదరాభిమానాలు సదా మాతో ఉండాలని ఆశిస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి. చంద్రశేఖర్, అదనపు డీజీపీ అనిల్ కుమార్, ఆచార్య కళాకృష్ణ, సంగీత నాటక అకాడమీ అవార్డు విజేత దీపికారెడ్డి, మైహోం గ్రూప్ వైస్ ఛైర్మన్ జూపల్లి జగపతిరావు, సాయి సిల్క్స్ కళామందిర్ వ్యవస్థాపకుడు, ఎండీ చలవాది ప్రసాద్, కేఫ్ నీలోఫర్ ఛైర్మన్ అనుముల బాబూరావు, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రొఫెసర్ ఉషారామన్, పీఆర్ డిజైన్ హౌస్ సీఎండీ పార్వతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల ను చిన్నచూపు చూడకూడదు

:జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ బి. సౌజన్య



**ప్రబాద సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 17:** గ్రేస్ వృద్ధాశ్రమన్ని సందర్శించిన జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ బి సౌజన్య సందర్శించారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం ఈ రోజు గ్రేస్ వృద్ధాశ్రమన్ని సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య తనికి నిర్వహించారు. ఈ తనికి లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య మాట్లాడుతూ వృద్ధుల పట్ల చిన్న చూపు చూడకుండా వాళ్ళ యొక్క బాగోగులు చూసుకుంటూ వారిని గౌరవంగా చూడాలి అన్నారు. అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తేలిపారు. న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించాలని అన్నారు. ఈ తనికి లో వృద్దులు, గ్రేస్ వృద్ధాశ్రమమం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారులు వినతి ఇచ్చి వెళ్లిన వెంటనే సమస్యలు పరిష్కారంచూపాలి

:పి. ప్రావీణ్య సంగారెడ్డి జిల్లా కలెక్టర్



**ప్రజావాణి కి 25 దరఖాస్తులు.** ప్రజావాణి కార్యక్రమము కేవలం సమస్యలు వినే కార్యక్రమంగా కాకుండా పరిష్కారాల వేదికగా నిలపాలని వినతి ఇచ్చి వెళ్లిన వెంటనే పరిష్కారం చూపాలని పి . ప్రావీణ్య , జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు . సోమవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 25 దరఖాస్తుల అందాయని తెలిపారు . ప్రజల నుండి వివిధ అంశాలకు సంబంధించిన ఫిర్యాదుల వినతిపత్రాలు అధికారులతో కలిసి స్వీకరించారు . రెవెన్యూ , పంచాయతీరాజ్ , సంక్షేమ పథకాల అర్హత, మున్సిపల్ సమస్యలు వంటి అనేక అంశాలపై వచ్చిన దరఖాస్తులను స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడారు ప్రజలు నేరుగా అధికారులను కలుసుకొని తమ సమస్యలు చెప్పుకునే అవకాశం కల్పించడం వల్ల పారదర్శక పరిపాలనకు తోడ్పడుతోందని అధికారులకు తెలిపారు. ప్రజావాణి కార్యక్రమాన్ని సమస్యలు పరిష్కరించే వేదికగా మార్చాలని, పేర్కొన్నారు . కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు అవసరమైన సూచనలు, సహాయం అందించడంలో అధికారులు , సిబ్బంది చురుకుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అదనపుకలెక్టర్లు చంద్రశేఖర్ ,మాధురి ,డి ఆర్ ఓ పద్మజారాణి,జడ్పీ సీఈఓ జానకిరెడ్డి , వివిధశాఖల జిల్లా అధికారులు, సిబ్బంది ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గంధంగూడ, బైరాగిగూడ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి కోరారు. ఈ మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానికంగా రోడ్ల సమస్యలు, డ్రైనేజ్ సమస్యలు కొద్దిపాటి పెండింగ్ లో ఉన్న వర్కును పూర్తి చేయాలని అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి అతి త్వరలో పనులను పూర్తి చేస్తామని మాట ఇచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, బీసీ సెల్ అధ్యక్షుడు అంకం శ్రీనివాస్ నేత, సాధిక్, మాజీ ఎంపిటిసి భోగాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఉమెన్ ట్రాఫికింగ్ ట్రైనింగ్ పై అవగాహన సదస్సు



**పెబ్బేరు నవంబర్ 17 ప్రభాత సూర్య** వనపర్తి జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేర్, కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థినిలకు, హార్ట్ ఫుల్ నెస్ కార్యక్రమంలో భాగంగా భయము ఒత్తిడి ఆందోళన, పై మరియు డ్రగ్స్ గురించి కళాశాల విద్యార్థుల కౌన్సిలర్ సి కృష్ణయ్య ఉమెన్ ట్రాఫికింగ్ పై , మానవ అక్రమ రవాణా అంశంపై గురించి వివరించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల చదివే విద్యార్థుల యొక్క మానసిక ఆందోళనలు భయము ఒత్తిడి గురికాకుండా, యోగా మెడిటేషన్ చేయాలని, డ్రగ్స్ మమ్మారి నీ తరిమికొట్టాలని, మన చుట్టుపక్కల ఎవరైనా డ్రగ్స్ తీసుకున్నట్లయితే, పోలీస్ యాంటీ డ్రగ్స్ టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి ఫోను చేయాలని తెలిపారు. విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో చదువుకునేలా, రోజువారి కార్యక్రమంలో తప్పకుండా మెడిటేషన్ అలవాటు చేసుకోవాలని వీటి ద్వారా మంచి అలవాట్లు వస్తాయని తెలియజేశారు. యాంటీ డ్రగ్స్ కమిటీలో కళాశాల ప్రిన్సిపల్, విద్యార్థుల కౌన్సిలర్, పోలీస్ అధికారి, విద్యార్థుల తల్లిదండ్రులు, కమిటీలో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ భద్రాసేన్, కృష్ణకుమారి మేడం, నవీన్ కుమార్, ఈశ్వర్. విద్యార్థినీలు పాల్గొన్నారు

## సత్తయ్య మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు




**గట్టుపల్ ప్రభాత సూర్య. నవంబర్ 17:**గట్టుపల్ మండలం వెల్మకన్న గ్రామంలో సిపిఎం మాజీ ఎంపీటీసీ గంగనబోయిన సత్తయ్య మరణం వార్త విని మాజీ ఎమ్మెల్యే. నంద్యాల నరసింహారెడ్డి తుమ్మల వీరారెడ్డి జిల్లా కార్యదర్శి దోనూరి నర్సిరెడ్డి సీఐటీయూ యాదాద్రి. జిల్లా ఉపాధ్యక్షుడు. సీఐటీయూ. మునుగోడు మండల కన్వీనర్. వరుకుప్పల ముత్యాలు. వారు మాట్లాడుతూ సత్తయ్య మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు అని మాట్లాడారు ఈ కార్యక్రమంలో తలకుల గోపాల్ రెడ్డి చాపల మారయ్య. దోటి సాయిలు. భీమనపల్లి కనకయ్య. కర్నాటి వెంకటేశం. అయితేగాని యాదయ్య. పరమేష్ టేకుమట్ల కృష్ణ దోటి తదిపరులు పాల్గొన్నారు నరసింహ. దోటినరసింహ దోటి. నరసింహ. సిక్కుల సత్తయ్య. సిక్కుల సైదులు. తదిపరులు పాల్గొన్నారు

## మాకు ప్రభుత్వం ఇల్లు మంజూరు చేయాలి



**మునుగోడు నవంబర్ 17:(ప్రభాత సూర్య)** నల్గొండ జిల్లా మునుగోడు మండల జమస్తాన్ పల్లి గ్రామానికి చెందిన అందుగుల సువర్ణ భర్త సహదేవులు నిరుపేద కుటుంబ..ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లు మొదటి విడతలో రావడం జరిగింది..ఇల్లు రావడంతో నివాసం వుంటున్న రేకుల ఇళ్లు తీసివేయడం జరిగింది. .పాత బిస్మెంట్ మీద ఇల్లు నిర్మాణం చేయడం జరుగుతుంది అని సంబంధిత అధికారులు ఇల్లు క్యాన్సెల్ చేయడం జరిగింది బాధితులు వాపోతున్నారు. ..నిరుపేదలమయిన మాకు ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించాలని ప్రభుత్వాని కోరుతున్నారు..

## మేకల యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనం



**నల్గొండ నవంబర్ 16 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణ కేంద్రంలో నాగార్జున డిగ్రీ ప్రభుత్వ కళాశాల మైదానంలో మేకల యాదగిరి యాదవ్ అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేసిన సదరు సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభం చేసి మాట్లాడారు. యాదవులకు మారుపేరు నమ్మకం, యాదవులు శ్రీకృష్ణ వారసులు ధర్మం నీతి నిజాయితీగా సమాజంలో ఉంటూ పదిమందికి సాయం చేసే గుణమే యాదవ్ కులస్తులు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న మేకల యాదగిరి యాదవ్ కు అభినందనలు తెలిపారు. దున్నపోతుల ఆటపాటలతో క్రీడా మైదానం ఆనందభాష్పాలతో వెరిసిల్లింది ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, మహిళలు, యాదవ బంధువులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకాల పఠనాన్ని అలవాటు చేసుకోవాలి





**జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య**
**చిన్నారి నుంచి సీనియర్ సిటిజన్**
**వరకు అందరికీ గ్రంథాలయ సేవలు**
**గ్రంథాలయంలో క్విజ్, వ్యాస రచన పోటీలు**
**జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు విశేష స్పందన.**

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 17:** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సారథ్యంలో సోమవారం క్విజ్ , వ్యాస రచన పోటీలను నిర్వహించారు. గ్రంథాలయ శాస్త్రం, పుస్తక పఠన ప్రాధాన్యం, చదివే అలవాటు పెంపు, ఉత్తమ చదువరి ప్రోత్సాహకం వంటి విషయాలపై విద్యార్థులను ప్రోత్సహిస్తూ పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సరస్వతి దేవి, జవహర్‌లాల్ నెహ్రూ, డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ చిత్రపటాలకు పుష్పమాలలు అర్పించి, అనంతరం గ్రంథాలయ ప్రతిజ్ఞతో వారోత్సవాల ప్రారంభోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయంలో లభించే అన్ని రకాల పుస్తకాలను చిన్నారుల నుండి సీనియర్ సిటిజెన్స్ వరకు అందరూ చక్కగా వినియోగించుకోవాలని తెలిపారు. ముద్రిత గ్రంథాలతో పాటు డిజిటల్ గ్రంథాలయాలు ఆధునిక కాలంలో అత్యంత ప్రాముఖ్యమని, వాటిని అభివృద్ధి చేయడానికి సి.యస్.ఆర్ నిధుల సహకారం అందించే దిశగా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. గ్రంథాలయం అందిస్తున్న సేవలు, పాఠకుల అవసరాలు, అభివృద్ధి చేయవలసిన అంశాలపై వివరణాత్మకంగా గ్రంథాలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోటీల్లో పాల్గొన్న వివిధ విద్యాసంస్థల విద్యార్థులను అభినందించిన కలెక్టర్, పోటీ పరీక్షల పుస్తకాలు మాత్రమే కాకుండా నవలలు, సాంస్కృతిక గ్రంథాలు, అకాడమీ పబ్లికేషన్లు, పత్రికలు తదితరాలను చదివే మంచి అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది శ్రీనివాస్, ప్రశాంత్, శోభారాణి, వరలక్ష్మీ, సావిత్రి, కృష్ణమూర్తి, నాగరాజు తదితరులతో పాటు అనేకమంది పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా 14వ వార్షికోత్సవ శోభ యాత్ర





**అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార**
**సమితి వ్యవస్థాపకులు. శ్రీ రాజ్ దేశ్ పాండే**



**పెబ్బేరు నవంబర్ 17. ప్రభాత సూర్య** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం 14వ ఆలయ వార్షికోత్సవం పురస్కరించుకొని సోమవారం తెల్లవారుజాము నుంచి అయ్యప్ప స్వామికి అష్టాభిషేకాలతో అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం ఉత్సవ విగ్రహాన్నితో పట్టణ పురవీధుల గుండా అంగరంగ వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. స్థానిక సుభాష్ చౌరస్తా వద్ద అయ్యప్ప స్వాములు ఎరిమేలిలో రంగులు పూసుకుని పేటైతుళ్ళి ఎలా ఆడుతారొ.... అదేవిధంగా నే స్థానిక సుభాష్ చౌరస్తా లో అయ్యప్ప స్వాములు పేటైతుళ్ళి రంగులతో ఆడి అనంతరం బీచుపల్లి కృష్ణానదిలో అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహానికి పంబ స్నానం చేయించి అభిషేకాలతో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. సాయంకాలం అయ్యప్పస్వామి ప్రత్యేక పూజలు చేశారు. పడిపూజ కార్యక్రమాన్నికి ముఖ్యఅతిథిగా అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వ్యవస్థాపకులు శ్రీ రాజ్ దేశ్ పాండే తో పాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని పడిపూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా విజయవంతం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదం. అల్పాహార కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో. ఆలయ కమిటీ సభ్యులు. ఈశ్వర్ స్వామి. శ్రీనివాసులు స్వామి. ప్రదీప్ గౌడ్ స్వామి. శ్రీనివాస్ గౌడ్ స్వామి. హనుమంత్ రెడ్డి స్వామి. బాలవర్ధన్ స్వామి. వీర బొజ్జ స్వామి. బుజ్జి స్వామి. మధు రాములు స్వామి. శాంతన స్వామి. ఎల్లారెడ్డి స్వామి. మరియు అయ్యప్ప కన్నె స్వాములు గురు స్వాములు పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీ స్కూల్లో ఎంపికైన లిస్టును ప్రకటించాలి కలెక్టర్ కు వినతి



**నల్గొండ నవంబర్ 16 ప్రభాత సూర్య** నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కనగల్ మండలం బోయినపల్లి గ్రామస్తుల నిరుద్యోగులు కలెక్టర్ కి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. కనగల్ మండలం బోయినపల్లి గ్రామస్తుల మహిళ నిరుద్యోగులం బోయినపల్లి ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ అశోక్ తాత్కాలిక టీచర్ల అవసరం మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. 8 మంది మహిళ అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఈ దరఖాస్తులో ఉన్న ఎస్సీ, బీసీ వర్గానికి చెందిన మహిళలు ఉన్నత చదువులు చదివి పీజీ,డిగ్రీ, బీఈడీ, టెట్, క్వాలిఫై అయిన వారు ఉన్నప్పటికీ వీటిని పరిగణలోకి తీసుకోకుండా ఎంపిక చేశారు. ఇట్టి విషయంపై ఎంఈఓ ప్రధానోపాధ్యాయులు అని అడగగా బాధ్యతరహితంగా సమాధానం ఇస్తున్నారు. మీరు డిఇఓ కార్యాలయానికి వెళ్లి కనుక్కోండి మమ్ములను అడగొద్దు అని అంటున్నారు. ఒకవేళ ఎంపిక జరిగినట్లయితే ఏ అర్హత బట్టి ఏ సామాజిక వర్గానికి ఎన్ని ఇచ్చారు తెలుపాలని కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. దీనిపై కలెక్టర్ న్యాయ విచారణ జరిపించి న్యాయమైన నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు.

# లక్ష్మణ్ కుటుంబానికి అండగా ఉంటాం

**మైలార్ దేవ్ పల్లి డివిజన్**
**బిఆర్ఎస్ పార్టీఅధ్యక్షులు ఎస్ వెంకటేష్**
**మణికొండ పాలమూరు కురుమ**
**సంఘం అధ్యక్షులు ఎస్ నరసింహులు**




**గండిపేట్, : సూర్య ప్రతినిధి** బాబుల్ రెడ్డి నగర్ కి చెందిన బిఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్ కుటుంబానికి అండగా ఉంటామని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీఅధ్యక్షులు ఎస్ వెంకటేష్ కురుమ, మణికొండ పాలమూరు కురుమ సంఘం అధ్యక్షులు ఎస్ నరసింహులు అన్నారు. లక్ష్మణ్ కుమారుడు అశోక్ కాలును తొలగించడంతో రూ.40,100 ల ఆర్థిక సాయాన్ని మణికొండ పాలమూరు కురుమ సంఘం తరపున అందజేశారు. ఇటీవలే బీఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్ అకాల మరణం చెందడంతో వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులకు గురికావడంతో వారి కుటుంబానికి ఆర్థిక భరోసాను కల్పించడం జరిగిందన్నారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి కొంచెమైనా తోడ్పాటుగా నిలవాలని, వారి బాధను పంచుకుంటూ సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు కలిసి ఈ సహాయాన్ని అందించారు. లక్ష్మణ్ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి దేవుడు ధైర్యం ప్రసాదించాలని మణికొండ పాలమూరు కురుమ సంఘం ప్రార్థిస్తోంది. సంఘం ఎల్లప్పుడూ సమాజ సేవలో ముందుంటుందని, ఇలాంటి సమయంలో కుటుంబాలకు అండగా నిలవడమే తమ బాధ్యత అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మణికొండ పాలమూరు కురుమ సంఘం సభ్యులు బాబుల్ రెడ్డి నగర్ కురుమ సంఘం అధ్యక్షులు ఎస్ నరసింహ, కె రమేష్, జి రాములు, ఉప్పల్ శ్రీను, తిమ్మప్ప, హరికృష్ణ, నరసింహ, అశోక్, పూజారి శివ, రాజ్ కుమార్,



శేఖర్, ప్రవీణ్, సన్ని, రఘువీర్, జి మహేష్, కే మారుతి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జంతువు సంరక్షణ సామాజిక బాధ్యత



జంతు రాజ్యంలో అడవికి రాజైన సింహం తర్వాత అగ్రస్థానం పులిదే. పెద్దపులి రాజసం ఇతర ఏ జంతువుకు రాదు. వేటగాళ్ల బారి నుంచి కాపాడేందుకు ప్రభుత్వాలు లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నా.. ఆశించిన ఫలితాలు కనిపించడం లేదు. గత వందేళ్లలో పులుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. పులులు మనగడను ప్రశ్నార్ధకముగా మార్చేస్తున్నాయి. పెద్దపులులను భవిష్యత్ తరాలు జూలోనే చూసేలా పరిస్థితులు తయారవుతున్నాయి. నాగరిక సమాజం పులుల పాలిట శాపంగా మారుతోంది. 1972 నవంబర్ 18 వ తేదిన భారత జాతీయ జంతువు గా పెద్దపులిని స్వీకరించారు. ప్రభుత్వం జాతీయ జంతువుగా ప్రకటించింది. పులి భారతదేశం, బంగ్లాదేశ్, మలేషియా, దక్షిణ కొరియా దేశాలకు జాతీయ జంతువు. శాస్త్రయ నామం పాంథేరా టైగ్రిస్. టైగర్ అనే పదం గ్రీకు భాషలోని టైగ్రిస్ నుండి వచ్చింది. దాని అర్థం బాణం. పాంథేరా అంటే పసుపు జంతువు అని అర్థం. సుమారు 11 అడుగుల పొడవు, 300 కిలోల వరుకు బరువు ఉంటుంది. సుమారు 5 మీటర్ల దూరం వరకు దూకుతుంది. గంటకు 65 కిమీ వేగంతో పరుగెడుతుంది. పులి ఒంటి మీద దాదాపుగా 100 చారలు ఉంటాయి. ఏ రెండు పులుల ఒంటి మీద చారలూ ఒకేలా ఉండవు. పెద్ద పులి ఉందంటే ఆ అడవిలో పర్యావరణ సమతుల్యం పరిఢవిల్లుతుంది. ఒక పులి సంచరించే ప్రాం తం చుట్టుపక్కల మరో పులి సంచరించదు. 25 నుంచి 30 కిలోమీటర్ల మేర ఒక పులి తన సామ్రాజ్యాన్ని విస్తరిస్తుంది. ఫుడ్ పిరమిడ్‌లో అగ్రస్థానంలో ఉండే పెద్ద పులి నివసించాలంటే ఆ ప్రాంతంలో చిన్నా, పెద్దా అన్నిరకాల జంతువు లుండాలి. మంచి వర్షపాతం ఉండాలి. పచ్చని చెట్లతోకూడిన దట్టమైన అడవి అయ్యి ఉండాలి. ఇది పెద్దపులి రాజసం. మన దేశంలో రాయల్ బెంగాల్ టైగర్ ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిన జాతి. రాణా టైగర్‌గా వ్యవహరించే ఈ పులిని మన ప్రభుత్వం జాతీయ జంతువుగా ప్రకటించింది. పులి (పాన్థెర టైగ్రిస్) ఫెలిడే కుటుంబానికి చెందినదిబీ పాన్థెరా తరగతికి చెందిన నాలుగు పెద్ద పిల్లులలో ఇది ఒకటి. భారతదేశం ప్రపంచంలో కెల్లా అత్యధికంగా అడవులలో నివసించే పులుల జనాభాను కలిగి ఉన్న దేశం. వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ ప్రకారం, ప్రపంచంలోని పులులలో, భారత దేశంలోనే ఉన్నాయి. పూర్వకాలములో పులులు ఎక్కువగా వుండేవి. ప్రజారక్షణ కారణంగా రాజులు వాటిని వేటాడేవారు. ఇప్పుడు వాటికే రక్షణ కరువైంది అనటంలో ఎటువంటి సందేహము లేదు. పులులను వేటాడటానికి , స్మగ్లింగ్ చేయటానికి కారణం పులి చర్మం, గోర్లు, దంతాలు చాలా విలువైనవిగా భావిస్తున్నారు. పులిలో ఔషధగుణాలు వున్నాయి అని నమ్ముతారు. ఔషధ గుణాలు వున్నట్టు ఎటువంటి శాస్త్రీయమైన ఆదారాలు లేవు. పులుల్ని వేటాడటం ఆ తర్వాత వాటి చర్మాలను ఇంట్లోని గోడలకు వేలాడదీయటం మన పూర్వపు రాజులకు ఒక ఆట. పులిగోర్లను లాకెట్లలో ధరించి మేడలో వేసుకోవటం రాచరికానికి హెరీదాగా భావించేవారు. మొఘల్ చక్రవర్తులలో అక్బర్ కు పులుల వేట అంటే చాలా ఇష్టం. పులుల్ని వేటాడటం అనేది రాచరికపు హుందాతనానికి దర్పణంగా భావించేవారు. జానపద సాహిత్యంలో రాజకుమారుల వీరత్వాన్ని తెలపాలంటే, శౌర్యాన్ని ప్రదర్శించాలంటే పులులతో తలపడటమే ఉండేది. రాజులు, జమీందారులు పూర్వం వేటను వినోదంగా భావించేవారు. గ్రామాల్లోకి వచ్చే పులులను వేటగాళ్ళు కాపుకాసి మట్టుబెట్టేవారు. అడవుల విస్తీర్ణం తగ్గిపోవటం వలన, ఇలాంటి వేటల వలన కారణాలే మయితేనేం నేడు పులుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. చాల రకాల పులులు ప్రస్తుతం విలుప్తమైపోయాయి. కొన్ని రకాల పులులు విలుప్తమయే ప్రమాదస్థితిలో జీవిస్తున్నాయి. పులి రాజసానికి, ఠీవికి పేరు.దాని కళ్ళలోని స్ఫురద్రూపం, నడకలో గాంభీర్యం చూస్తేనే వణుకు పుడుతుంది. పులి మన జాతీయ జంతువు. పూర్వపు రాజులు పులుల బొమ్మలను తమ జెండాల మీదా, మిలటరీ చిహ్నాలు గానూ ఉపయోగించేవారు. క్రీడల పోటీల సమయంలో వాటిని ఆయాదేశాల మస్కట్ లుగా కూడా రూపొందిస్తునారు. అడవుల విస్తీర్ణం తగ్గిపోవడం వల్ల, వేటగాళ్ళ వల్ల పులుల సంఖ్య 2010 సంవత్సరంలో లెక్కల ప్రకారం 3200 సంఖ్యకు తగ్గిపోయాయి. పెద్ద సైజు అడవి పులులు 3.38 మీటర్ల పొడవు వరకు ఉంటుంది. 380 కిలోల బరువును కలిగి యుంటుంది. సాధారణ మగపులి దాదాపు 250 కిలోల బరువు ఉంటుంది. ఆడపులి సుమారు 160 కిలోల వరకు బరువు ఉండవచ్చు. సాధారణంగా పులులలో 41 రకాల ఉపజాతులున్నాయి. వీటిలో ఎన్నో రకాల పులులు ప్రస్తుతం అంతరించాయి. అంతరించిపోయే దశలో ఉన్నాయి. అందువలననే పులుల సంరక్షణ చాలా ఆవశ్యకం. ప్రస్తుతం ఉన్న జాతుల్లో బెంగాల్ టైగర్, ఇండో చైనీస్ టైగర్, మలయన్ టైగర్, సైబీరియన్ టైగర్, సౌత్ చైనా టైగర్, సుమత్రన్ టైగర్ ఉన్నాయి. భారత్, నేపాల్, టర్కి భూటాన్, రష్యా దేశాలలో పులులు ఎక్కువగా ఉంటాయి. 1913లో ప్రపంచ వ్యాప్తంగా పులులు లక్షదాకా ఉండేవి. పులులు అధికంగా జీవిస్తున్న దేశాలలో భారతదేశం మొదటి స్థానంలో ఉన్నది. మన దేశంలో పలు 47 అభయారణ్యాలు ఉన్నాయి. భారత్‌లో పన్నెండేళ్లలో పులుల సంఖ్య రెట్టింపైంది. 2006లో 1,411గా ఉన్న వీటి సంఖ్య, 2010లో 1,706గా ఉన్న పులుల సంఖ్య 2014 నాటికి 2,226కు, 2018లో 2,967కు చేరింది. గత ఆరేళ్లలో ఏడు వందలకు పైగా పెరిగింది. 2014లో అవిభాజ్య ఆంధ్ర ప్రదేశ్‌లో పులుల సంఖ్య 68 కాగా, 2018 నాటికి ఏపీ, తెలంగాణల్లో కలిపి వీటి సంఖ్య 74కు చేరింది. ఏపీలో 48, తెలంగాణలో 26 పులులు ఉన్నాయి. పెద్దపులులు గతంలో దట్టమైన అరణ్యాల్లోనే ఉండేవి. మనుషుల జాడ ఉంటే మకాం మార్చేవి. కొన్నాళ్లుగా పులుల సంతతి పెరుగుతోంది. అదే సమయంలో అటవీ విస్తీర్ణం తగ్గుతోంది. ఈ క్రమంలో ఆవాసం కోసం అటవీ శివారు ప్రాంతాలకు అంటే జనావాసాల సమీపానికి పులులు వచ్చేస్తున్నాయి. అడవుల పెంపకం పై దృష్టి సారించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

# సరిహద్దు సైనికుల సేవలు నిరుపమానం


భారత దేశ ప్రజలు అనుక్షణం ప్రశాంత జీవనం గడుపుతూ సంతోషంగా ఉన్నారంటే కారణం భారత సైనికులు ఇరవై నాలుగు గంటలు సరిహద్దుల్లో దేశానికి కాపలా కాస్తూ ఎడారి ఎండల్ని, మంచుకొండల మంచును, నిరంతరం కురిసే వర్షాలను లెక్క చేయకుండా దేశ రక్షణలో ప్రాణ త్యాగానికైనా సిద్ధపడి ఉండడం వల్ల మాత్రమే. కోట్లాది భారతీ యుల కోసం తమ కుటుంబాలకు దూరంగా మంచు కొండల్లో, ఎముకలు కొరికే చలిలో విధులు నిర్వర్తిస్తూ దేశాన్ని కంటికి రెప్పలా కాపలా కాస్తూ, కేవలం దేశరక్షణకే పరిమితం కాకుండా వరదలు, భూకంపాల వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజల రక్షణలోనూ ముందుంటున్న మన సైనికుల రుణాన్ని ఏ విధంగా తీర్చుకోవడం సాధ్యం.. దేశానికి అన్నం పెట్టేది రైతన్న అయితే, దేశాన్ని కాపాడేది సైనికుడు. అందులోనూ త్యాగానికి ప్రతీక సైనికుడు. అందుకే "జై జవాన్, ఆ తరువాత జై కిసాన్" దని అని దేశ మలి ప్రధాని లాల్ బహదూర్ లాంటి పెద్దలు అన్నారు. దేశసేవ కోసం ఎంతో మంది సైనికులు సరిహద్దులో విధులు నిర్వర్తిస్తున్నారు. సైనికులలో మూడు బృందాలుండేవి. మద్రాస్ శాపర్స్, బెంగాల్ శాపర్స్, బాంబే శాపర్స్ ఉండగా 1932 నవంబర్ 18న వీటిని విలీనం చేశారు. అప్పటి నుంచి వీరి అత్యున్నత సేవలు చరిత్రలో భాగమయ్యాయి. అటు యుద్ధ సమయం లోనూ, ఇటు శాంతి సమయాల లోనూ వీరి సేవలు అసమానంగా సాగుతూ వస్తున్నాయి. భారతీయ సైన్యం చరిత్ర కొన్ని వేల సంవత్సరాలకు పైబడిందే. మహాభారత కాలాల్లో కురుక్షేత్ర సంగ్రామంలో లక్షలాది మంది యుద్ధంలో పాల్గొన్నారు. రథాలు, గుర్రాలు, ఏనుగులపై నుంచి యుద్ధం సాగించడమే కాకుండా నేలపై నుంచి కూడా యుద్ధం చేసారు. అప్పట్లో విశ్వశాంతి, ధర్మ పరిరక్షణల కోసం అనేక యుద్ధాలు జరిగాయి. క్రమక్రమంగా రాజ్య విస్తరణ కాంక్షతో, నాగరికత పెరిగే కొద్దీ వాయవ్య దిశగా హిందూకుష్ పర్వతాల ద్వారా చొరబాట్లు పెరిగాయి. ఎన్నో శతాబ్దాల పాటు అక్కడ పర్యవేక్షణ లేదు. ఆ తరువాత చొరబాట్లకు అనేక మార్గాలు ఏర్పడ్డాయి. వీటిని ఎదుర్కొనేందుకు ఆయా ప్రదేశాల రాజ్యాధినేతలు యుద్ధాలు చేయాల్సి వచ్చేది. స్వదేశీ తెగల్లోని సైన్యం ప్రధాన ఆయుధాలు విల్లు, బాణాలు. ఆనాటి యుద్ధ కారణాలు పరిమితంగా ఉండేవి. మనుగడ, చొరబాట్లకు సంబంధించినవే ఎక్కువ. భారతీయ రాజకీయ చరిత్రలో చెపుకోదగ్గ తొలి చొరబాటు క్రీ.పూ.327 లో అలెగ్జాండర్

## వెల్మకన్య గ్రామంలో సిపిఎం నేత గంగనబోయిన సత్తయ్యకు కన్నీరుమన్నానాలు



**గట్టుపల్ ప్రభాతసూర్య 17** గట్టుప్పల్ మండలం వెల్మకన్య గ్రామానికి చెందిన సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిగా, మాజీ ఎంపీటీసీగా ప్రజాసేవలో నిలిచిన గంగనబోయిన సత్తయ్య ఇక లేరు. కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్న ఆయన ఆదివారం తుదిశ్వాస విడిచారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు విషాదలోకంలో మునిగిపోయారు. ముఖ్యంగా ఈరోజు పెద్ద కుమార్తె భవాని తలకొరివి పెట్టే వేళ, గ్రామం అంతా కమ్ముకున్న విషాద వాతావరణం మరింత దుఃఖాన్ని నింపింది. కన్నీరుమున్నీరు కార్చుకుంటూ ప్రజలు సత్తయ్యకు చివరి వీడ్కోలు పలికారు. సత్తయ్య ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసిన నాయకుడిగా అందరికీ ఆదర్శం. గ్రామాభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ఎన్నటికీ మర్చిపోలేనిదని గ్రామస్తులు స్మరించుకున్నారు. తరువాత ఆయన అంత్యక్రియలను స్వగ్రామంలో ఆటపాటల మధ్య, ఎర్రజెండాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యకర్తలు, గ్రామ ప్రజలు, స్థానిక కళాకారులు భారీ సంఖ్యలో పాల్గొని ఆయనకు నివాళులర్పించారు. ప్రజా సేవలో చిరస్మరణీయమైన కామ్రేడ్ సత్తయ్య మరణం తీరనిలోటు.

## కారు ప్రమాదంలో గాయపడ్డ ప్రేమ్ రాజ్ కు పరామర్శ



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ప్రేమ్ రాజ్ కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడటం బాధకరమని, ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆకాంక్షించారు. ఈ నెల 14వ తేదీన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ప్రేమ్ రాజు శంషాబాద్ నుండి వారి సతీమణితో కారులో బయలుదేరగా ఆమనగల్లు ప్రాంతంలో కారుకు యాక్సిడెంట్ అయ్యి ఆయన మెడకు తీవ్రమైన గాయం కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండటంతో ప్రేమ్ రాజ్ ను బండారు దత్తాత్రేయ మర్యాదపూర్వకంగా కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ ప్రేమ్ రాజ్ ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని కోరుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, డి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# టెక్నాలజీ యుగంలో ఉద్యోగ కల్పన సాధ్యమా!

పాలకులు నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు ప్రయత్నిం చడం మంచిదే కానీ ఉపయోగించే సాంకేతికతో దేశంలో ఏర్పడే సమస్యలను కూడా పరిగణనలోకి తీసుకుంటే మంచిది.నేడు ఏఐ అనే నూతన సాంకేతిక పరిజ్ఞానంతో యువత నిరుద్యోగంలోకి పోయి దేశంలో అశాంతి ఏర్పడే పరిస్థితులు రాకూడదు. ప్రస్తుతం ప్రభుత్వాల దృష్టి అంతా భారీ స్థాయి మెగా ఇండస్ట్రీస్ వైపుకే పోతోంది. పెద్ద పరిశ్రమలకు, అంతర్జాతీయ సంస్థలకు ఒకదాని తర్వాత ఒకటి ప్రోత్సాహకాలు సబ్సిడీలు, భూములు టారిఫ్ రాయితీలు లభిస్తున్నాయి. కానీ సాఫ్ట్‌వేర్ కంపెనీలు లక్షల మంది ఉద్యోగాలను తొలగిస్తున్నాయి. దీనికి కారణం ఏఐ అనే నూతన సాంకేతిక పరిజ్ఞానం. దీనివల్ల దేశంలో కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాయి. ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. మానవ మనుగడే భారంగా మారింది.పెట్టుబడిదారీ వ్యవస్థ ఉద్యోగ కల్పనలో ఎంత నిబద్ధత కలిగి ఉన్నదో ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ని ప్రవేశపెట్టడమే తెలియజేస్తోంది. టెక్నాలజీ అనేది మనిషి శ్రమను తగ్గించడానికి దోహదం చేయాలి. కానీ మనిషికి జీవనాధార అవకాశాలను దూరం చేయడానికి దారి తీయకూడదు. కానీ పెట్టుబడిదారీ వ్యవస్థలో అదే జరుగుతోంది. కొత్త టెక్నాలజీని పెట్టుబడిదారీ వ్యవస్థలో ప్రవేశపెట్టినప్పుడు కార్మికుల ఉపాధి అవకాశాలు తగ్గి నిరుద్యోగానికి దారితీస్తుంది. దీనివల్ల ఆర్థిక వ్యవస్థలో ఆదాయ అసమానతలు పెరగడం, ఇది కొంతమం ది పెట్టుబడిదారుల చేతుల్లోకి పోవడం అశేష ప్రజానీకం వినియోగ స్థాయి పడిపోవడం డిమాండ్ తగ్గిపోవడం ఫలితంగా ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి దిగజారిపోతుంది. ఇటీవల కృత్రిమ మేధ వినియోగం వలన 14 వేల ఉద్యోగాలు పోతున్నాయని అమెజాన్ కంపెనీ తెలియజేసింది. ఇలా ఎప్పటికప్పుడు పెట్టుబడిదారులు ఉద్యోగ కల్పనపై దృష్టి పెట్టకుండా ఆదాయాలను పెంపొందించుకునే దిశగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ నిరుద్యోగాన్ని పెంచుతున్నాయి. ఇప్పటికే అమెజాన్ నుంచి మైక్రోసాఫ్ట్ కంపెనీ వరకు ఉద్యోగాలు కోల్పోయే వారి సంఖ్య 80000 వరకు ఉంటుందని ఒక అంచనా. ఈ సంవత్సరమే 1.12 లక్షల ఉద్యోగస్తులను 218 కంపెనీలలో తొలగించడం జరిగింది. 2022లో 1.65 లక్షల మందిని

# తొలుత పంచాయతీ

-మొదటిపేజీ తరువాయి

పొంగులేటి విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

**బీసీలకు 42% రిజర్వేషన్లపై చిత్తశుద్ధితో కృషి**

మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. "స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు ఆమోదించి గవర్నర్‌కు పంపితే అక్కడే ఆగిపోయింది. ఆర్డినెన్స్ తీసుకువస్తే హైకోర్టు స్టే విధించింది. సుప్రీంకోర్టుకు వెళ్తే... అక్కడ డిస్మిస్ అయింది. చిత్తశుద్ధితో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని ప్రయత్నం చేసినా కేంద్రం సహకారం లేదు. కోర్టుల్లోనూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్ణయం వచ్చింది. పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకపోతే.. నిబంధనల ప్రకారం 15వ ఆర్థిక సంఘం నుంచి రావాల్సిన రూ.3 వేల కోట్ల నిధులు వచ్చే మార్చితో మురిగిపోయే పరిస్థితి ఉంది. దీంతోపాటు గ్రామాల్లో పాలన వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అవుతున్న నేపథ్యంలో.. వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించింది. డిసెంబరులోనే పంచాయతీ ఎన్నికలను పూర్తి చేసేందుకు కసరత్తు ప్రారంభించాలని, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను క్యాబినెట్ ఆదేశించింది. ఇప్పుడు ఎన్నికలకు వెళ్లాలంటే.. 50% మించకుండా రిజర్వేషన్ల జాబితాను మరోసారి డెడికేటెడ్ కమిషన్ నుంచి తెప్పించుకోవాల్సి ఉంటుంది. గ్రామపంచాయతీల సర్పంచులు, వార్డు సభ్యుల రిజర్వేషన్ల సంఖ్యపై డెడికేటెడ్ కమిషన్ నుంచి నివేదిక కోరాలని మంత్రివర్గం తీర్మానించింది. వారం రోజుల్లో ఈ ప్రక్రియను పూర్తి చేసి... క్యాబినెట్ ఆమోదం పొందాలని సూచించింది. బీసీ రిజర్వేషన్లపై కోర్టుల్లో తీర్పులు కొలిక్కి వచ్చిన తర్వాతే... ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలపై నిర్ణయం తీసుకోవాలని క్యాబినెట్ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించిన తర్వాత నిర్ణయించాం. రాష్ట్రానికి రావాల్సిన రూ.3 వేల కోట్లు వదులుకోవడం ఇష్టం లేక పంచాయతీ ఎన్నికలు మాత్రమే పెట్టాలని తీర్మానించాం.

**మరికొన్ని నిర్ణయాలు**

తెలంగాణ సాధించుకున్న పదేళ్లలో రాష్ట్రానికి ప్రత్యేక అధికారిక గీతం లేకపోతే.. అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ'ను రాష్ట్ర గీతంగా ప్రకటించుకున్నాం. ఆ రుణాన్ని ఉడతాభక్తిగా తీర్చుకోవాలని ఆయన కుమారుడు దత్తసాయికి డిగ్రీ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగం ఇవ్వాలని క్యాబినెట్ తీర్మానించింది. 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని ప్రతి పాఠ్యపుస్తకం మొదటి పేజీలో ముద్రించాలని నిర్ణయించాం. తెలంగాణ ఉద్యమంలో అందెశ్రీ పాత్ర గురించి భావితరాలకు తెలియజేసేలా.. రాష్ట్రంలో అందెశ్రీ స్మృతివనం ఏర్పాటుకు నిర్ణయించాం.




ఎస్ఆర్ఎస్‌పీ ఫేజ్-2 ప్రధాన కాలువకు దివంగత నేత రాంరెడ్డి దామోదరరెడ్డి పేరు పెట్టాలని తీర్మానించాం. ఓఆర్ఆర్ లోపల ఉన్న పరిశ్రమలను బయటికి తరలించాలని గతంలోనే నోటీసులు ఇచ్చాం. ఆ భూములను 'మల్టీ యూజ్ జోన్లు'గా వినియోగించుకోవాలని నిర్ణయించాం. వాటికి ఎదురుగా ఉన్న రోడ్డు వెడల్పును బట్టి రాష్ట్ర ప్రభుత్వానికి రుసుం కట్టాలి. ఇందుకోసం హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీకి క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

డిసెంబరు 7 నాటికి ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి కావస్తోంది. ఈ సందర్భంగా ఫ్యూచర్ సిటీలో డిసెంబరు 8, 9 తేదీల్లో 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్-2047' ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. రెండేళ్లలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, సాధించిన విజయాలను 8న సమిట్ వేదికగా వివరిస్తాం. అందుకు యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలని అధికారులను క్యాబినెట్ ఆదేశించింది. వచ్చే నెల 9న 'తెలంగాణ రైజింగ్ 2047' దార్శనిక పత్రం (విజన్ డాక్యుమెంట్) విడుదల చేస్తాం" అని పేర్కొన్నారు.

**సౌదీకి మృతుల కుటుంబసభ్యులను తీసుకెళతాం**

ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. "సౌదీలో జరిగిన ప్రమాదంలో చనిపోయినవారి ఇళ్లకు వెళ్లి... కుటుంబ సభ్యులతో మాట్లాడాం. పవిత్ర స్థలం అయినందున మక్కాలోనే అంత్యక్రియలు చేయాలని వారు కోరుతున్నారు. అక్కడి భారత ఎంబసీ అధికారులతో మాట్లాడాం. మృతులు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున పరిహారం అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వం, సౌదీ ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవడానికి.. మంత్రి అజారుద్దీన్, ఎంఐఎం ఎమ్మెల్యే, మైనారిటీ విభాగానికి చెందిన ఒక అధికారితో కూడిన ప్రభుత్వ ప్రతినిధి బృందాన్ని వెంటనే సౌదీకి పంపించాలని క్యాబినెట్ నిర్ణయించింది. మృతుల కుటుంబాల నుంచి ఇద్దరిని చొప్పున రాష్ట్ర ప్రభుత్వ ఖర్చులతో పంపాలని నిర్ణయించాం. వారికి సౌదీ అరేబియా వీసాల కోసం ప్రయత్నాలు చేస్తున్నాం" అని తెలిపారు.

**త్వరలో గిగ్ వర్కర్ల సంక్షేమ చట్టం: మంత్రి వివేక్ వెంకటస్వామి**

గిగ్ వర్కర్ల సంక్షేమానికి ప్రత్యేక చట్టాన్ని రాష్ట్రంలో తీసుకురానున్నట్లు కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. మంత్రివర్గ సమావేశం అనంతరం సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. "గిగ్ వర్కర్లకు సరైన వేతనాలు చెల్లించాలనే డిమాండ్‌తో.. జాతీయస్థాయిలో చట్టం తీసుకురావాలని రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో చెప్పారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటక అసెంబ్లీలో దీనికి సంబంధించిన చట్టం ఆమోదం పొందింది. తెలంగాణలోనూ 4 లక్షల మంది గిగ్ కార్మికులకు పూర్తి భద్రత భరోసా కల్పించేలా చట్టాన్ని తీసుకురానున్నాం. ఇందులో 3 లక్షల మంది వరకూ జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్నారు.

వీరికి ఎటువంటి సెలవులు లేకపోగా.. రోజుకు 10-12 గంటలు పనిచేయాల్సి వస్తోంది. సామాజిక భద్రత, ఫిర్యాదుల పరిష్కారం, గుర్తింపు తదితర అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 2024 డిసెంబరు 23న గిగ్ వర్కర్ల ప్రతినిధులతో సమావేశమయ్యారు. వారితో పలుమార్లు సంప్రదింపులు జరిపాం. దాదాపు 64 విజ్ఞప్తులు వచ్చాయి. వాటిని పరిశీలించిన అనంతరం రూపొందించిన బిల్లును క్యాబినెట్ ఆమోదించింది. కొత్త చట్టం ద్వారా గిగ్ వర్కర్లకు చట్టబద్ధమైన గుర్తింపు, సామాజిక భద్రత లభిస్తాయి. ప్రత్యేకంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, హక్కులకు రక్షణ కల్పిస్తాం. ఈ బోర్డులో గిగ్ వర్కర్స్ యూనియన్, అగ్రిగేటర్లు, ప్రభుత్వ ప్రతినిధులు ఉంటారు. గిగ్ వర్కర్లను రిజిస్టర్ చేసుకునే బాధ్యత చట్టంలో ఉంటుంది. ఒక అధికారిని ప్రత్యేకంగా నియమించి, వారి సమస్యలను తెలుసుకుంటాం. వాటి పరిష్కారాలను చట్టంలో పొందుపర్చుతున్నాం.

గిగ్ వర్కర్లకు వైద్య చికిత్స, ప్రమాద బీమా వంటివి ఏమేం కల్పించవచ్చో... అవన్నీ పొందుపర్చుతూ కొత్త చట్టాన్ని క్యాబినెట్ ఆమోదించింది. త్వరలోనే అసెంబ్లీలో ప్రవేశపెడతాం. గిగ్ వర్కర్లకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఈ దిశగా చట్టం తీసుకురావడమనేది ఒక ఆరంభం మాత్రమే. మంత్రివర్గం ఆమోదించిన బిల్లు జాతీయస్థాయిలో తెలంగాణను మరింత ప్రత్యేకంగా నిలబెడుతుంది" అని వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. "సిగాచీ కార్మికుల గురించీ క్యాబినెట్ చర్చించింది. సుమారు రూ.45-50 లక్షల వరకూ పరిహారాన్ని మృతి చెందినవారి కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ నెల 20న మరోసారి సమావేశమై ఈ సమస్యపై చర్చిస్తాం" అని వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

# సౌదీలో మృత్యు ఘోష

-మొదటిపేజీ తరువాయి

మొత్తం 46 మంది బస్సులో ప్రయాణిస్తుండగా ఒక్కరు మాత్రం ఈ ప్రమాదం నుంచి బయటపడినట్లు సమాచారం. మరణించిన నగర వాసుల్లో 18 మంది పురుషులు, 26 మంది మహిళలు కాగా వీరిలో 10 మంది చిన్నారులు ఉన్నారు. వీరి మృతదేహాలను జెడ్డాలోని కింగ్ ఫహద్, కింగ్ సల్మాన్, అల్ మిఖత్ ఆస్పత్రులకు తరలించినట్లు స్థానిక అధికారులు తెలిపారు. జెడ్డాలోని భారత రాయబార కార్యాలయ అధికారులు అక్కడి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. మృతదేహాలను మదీనాలోనే స్థానిక సంప్రదాయాల మేరకు ఖననం చేయడానికి ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నారు. ఈ ఘటనపై ప్రధాని మోదీ, ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహా పలువురు ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు, హైదరాబాద్ సమీపంలోని చేవెళ్ల వద్ద జరిగిన రెండు ఘోర బస్సు ప్రమాదాలను మరిచిపోక ముందే మరో దుర్ఘటన జరగడం, ఏకంగా 44 మంది హైదరాబాదీలు మరణించడం నగరాన్ని కుదిపేసింది.

**మొత్తం 54 మంది యాత్రికులు**

ఉమ్రా యాత్ర కోసం నగరంలోని వివిధ ట్రావెల్ ఏజెన్సీల నుంచి మొత్తం 54 మంది ఈ నెల 9న బయలుదేరి వెళ్లారు. మక్కా సందర్శన అనంతరం నలుగురు అక్కడే ఆగిపోగా.. మరో నలుగురు కారులో మదీనాకు వెళ్లారు. మిగిలిన 46 మందీ బస్సులో మదీనా వెళ్తుండగా గమ్య స్థానానికి 25 కి.మీ దూరంలో, భారత కాలమానం ప్రకారం ఉదయం 1:30 గంటల సమయంలో ఈ ఘోరం జరిగింది. బస్సు రోడ్డు పక్కన ఆగి ఉండగా, ఆయిల్ ట్యాంకర్ ఢీకొట్టడంతో పేలుడు సంభవించినట్లు ప్రత్యక్ష సాక్షి ఒకరు చెప్పారు. అయితే ప్రమాదానికి కారణాలను సౌదీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. జెడ్డాలో ఉన్న భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయంలో 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజిజు త్రెలిపారు. 8002440003 (టోల్ ఫ్రీ), 00966122614093, 00966126614276 00966556122301 (వాట్సాప్) హెల్ప్‌లైన్ నంబర్లను ప్రకటించారు. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే జెడ్డా నుంచి



అధికారుల బృందం ఘటనా స్థలికి, ఆస్పత్రులకు వెళ్లినట్లు అక్కడి కార్యాలయ వర్గాలు తెలిపాయి. రియాద్‌లోని ఎంబసీ కార్యాలయం కూడా సౌదీ అధికారులతో కలిసి పని చేస్తోంది. సౌదీ ప్రమాదం నేపథ్యంలో న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో కూడా అధికారులు కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. (కాంటాక్ట్ నంబర్లు.. వందన, పీఎస్ టు రెసిడెంట్ కమిషనర్, లైజన్ హెడ్ %-%o91 98719 99044, సీహెచ్. చక్రవర్తి, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ %-% o91 99583 22143, రక్షిత్ నాయక్, లైజన్ ఆఫీసర్ %-%o91 96437 23157). ఇలావుండగా షెడ్యూల్ ప్రకారం యాత్రికుల బృందం ఈనెల 23న జెడ్డా నుంచి హైదరాబాద్‌కు బయలుదేరాల్సి ఉంది. ఈ మేరకు వీరికి విమాన టిక్కెట్లు సైతం బుక్ అయ్యాయి.

**ప్రధాని మోదీ సంతాపం**

ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. 'నేను తీవ్ర విచారంలో మునిగిపోయా. నా ఆలోచనలన్నీ ఆప్తుల్ని కోల్పోయిన వారి చుట్టూనే ఉన్నాయి. జెడ్డాలోని మన కాన్సులేట్, రియాద్‌లోని ఎంబసీ అవసరమైన సహాయ కార్యక్రమాలన్నీ చేపడుతున్నాయి. ఇక్కడి మన అధికారులు కూడా సౌదీ అధికారులతో కలిసి పని చేస్తున్నారు..' అంటూ మోదీ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. రష్యా పర్యటనలో ఉన్న కేంద్రమంత్రి జైశంకర్ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

**రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి**

సౌదీ ప్రమాదంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంటనే స్థానిక అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు తీవ్ర సంతాపం తెలిపారు. ఢిల్లీలోని అధికారులు, సౌదీలోని రాయబారితోనూ మాట్లాడాలని, కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని సహాయకచర్యలు తీసుకోవాలని సీఎస్ కె.రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డిని ఆదేశించారు. కాగా మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం అందించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.

మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్ నేతృత్వంలో ఎంఐఎం ఎమ్మెల్యే, మైనారిటీ శాఖ అధికారితో కూడిన ప్రతినిధి బృందం తక్షణమే సౌదీ అరేబియాకు బయలుదేరి వెళ్లనుంది. మృతుల కుటుంబాలను ముఖ్యమంత్రి సూచనల మేరకు అన్ని రకాలుగా అదుకుంటామని, యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చెప్పాట్టాలని సౌదీ అధికారులను కోరినట్లు మంత్రి అజారుద్దీన్ తెలిపారు. మృతులకు అక్కడే అంత్యక్రియలు నిర్వహించాలని, వారి కుటుంబాల నుంచి ఇద్దరిని అక్కడికి తీసుకెళ్లేందుకు ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. సీఎస్ ఢిల్లీలోని రాష్ట్ర ప్రభుత్వ సమన్వయ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్‌తో మాట్లాడి తగు ఆదేశాలిచ్చారు. రాష్ట్ర సచివాలయంలో మృతుల కుటుంబసభ్యులకు అవసరమైన సమాచారం అందించేందుకు వీలుగా 79979 59754, 99129 19545 టోల్ ఫ్రీ నంబర్లతో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ప్రమాదానికి సంబంధించిన సహాయ సహకారాల కోసం పోలీసు విభాగం తరఫున సంయుక్త పోలీసు కమిషనర్ (శాంతిభద్రతలు) తఫ్సీర్ ఇక్బాల్ పని చేస్తున్నట్లు హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు.

**ఎప్పుడూ ప్రమాదకరమే..**

సౌదీ అరేబియాలోని పవిత్ర స్థలాల నుంచి యాత్రికుల తరలింపు కొన్నిసార్లు ప్రమాదకరంగా మారుతోంది. ముఖ్యంగా హజ్ యాత్ర సమయంలో రోడ్లన్నీ బస్సులతో కిటకిటలాడుతుంటాయి. ట్రాఫిక్ జామ్‌లు ఎక్కువగా ఉంటాయి. 2023లో మక్కా నుంచి వెళ్తున్న ఓ బస్సును బ్రిడ్జిని ఢీకొట్టి మంటల్లో చిక్కుకోవడంతో 20 మంది మృత్యువాత పడ్డారు. సుమారు 25 మంది గాయపడ్డారు. 2019లో ఓ బస్సు మరో భారీ వాహనాన్ని ఢీకొట్టడంతో 35 మంది చనిపోయారు.

# ఐబొమ్మ ద్వారా బెట్టింగ్ యాప్‌ల ప్రచారం

హైదరాబాద్



ఐబొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమ్మడి రవి వల్ల సినిమా రంగానికే కాకుండా సమాజానికి కూడా బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ రూపంలో తీరని నష్టం జరిగిందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. దీన్ని కట్టడి చేయడంలో భాగంగా రవిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. సినీ హీరోలు చిరంజీవి, నాగార్జునలతో పాటు దర్శకుడు రాజమౌళి, నిర్మాతలు దిల్‌రాజు, సురేష్ బాబులతో కలిసి పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సోమవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ, ఇమ్మడి రవిపై ఐటీ యాక్ట్, కాపీ రైట్ యాక్ట్, బీఎన్ఎసలోని పలు సెక్షన్ల కింద నాలుగు కేసులు నమోదు చేశామని తెలిపారు. రవి కొత్త సినిమాల పైరసీ ద్వారా సినీ పరిశ్రమకు నష్టం చేశారని చెప్పారు. వెబ్‌సైట్లో బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ చేస్తున్నాడని, ఆ యాప్‌లలో డబ్బులు పోగొట్టుకొని అప్పుల పాలై చాలా మంది ఆత్మహత్యలు చేసుకున్నారని వెల్లడించారు. ఐ బొమ్మ మాస్టర్ మైండ్ రవి వద్ద 1972 నాటి గాఢ్‌ఫాదర్ సినిమా మొదలు ఇటీవల వచ్చిన ఓజీ సినిమా వరకు హాలీవుడ్, టాలీవుడ్, బాలీవుడ్, ఇతర భాషల సినిమాల పైరేటెడ్ కాపీలు 21వేల వరకు ఉన్నాయని తెలిపారు. పైరసీతో రూ.20 కోట్లు సంపాదిందించాడని, అందులో రూ.3 కోట్లు సీజ్ చేశామని వెల్లడించారు. ఐబొమ్మ వెబ్‌సైట్ల ద్వారా లక్షల మంది ప్రేక్షకులను 1విన్, 1ఎక్స్ బెట్ వంటి అక్రమ బెట్టింగ్ వేదికల వైపు మళ్లించాడని చెప్పారు. రవి వద్ద 50 లక్షల మంది సబ్‌స్క్రైబర్ల సమాచారం ఉందని, దీన్ని సైబర్ నేరగాళ్లు వాడుకునే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ డేటాను ఎవరెవరికి అందించారనే విషయమై లోతైన విచారణ చేపడుతామని చెప్పారు. రవి లేటెస్ట్ టెక్నాలజీ వినియోగించి ఉదయం థియేటర్‌లో రిలీజైన సినిమాను సాయంత్రానికే ఐబొమ్మలో పెట్టేవాడన్నారు. ఈ కేసులో దుద్దెల శివాజీ, సురస్ల ప్రశాంత్‌లను కూడా అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఐబొమ్మ, బప్పం టీవీ కొన్నేళ్లుగా సినిమాలను పైరసీ చేస్తున్నాయని, కొన్ని సినిమాలను థియేటర్లలో విడుదల కాగానే కొన్ని సినిమాలను ఓటీటీలో విడుదల కాగానే గంటల వ్యవధిలోనే రెండు వెబ్‌సైట్లలో అప్‌లోడ్ చేస్తున్నారని తెలిపారు. థియేటర్లలో కెమెరాలు పెట్టి, ఓటీటీ ప్లాట్ ఫామ్‌లో స్క్రీన్ రికార్డ్ చేస్తూ ఆ వీడియోలను వెబ్‌సైట్లలో అప్‌లోడ్ చేశారని తెలిపారు. రెండు వెబ్‌సైట్లనూ నిలిపివేశామని తెలిపారు. పైరసీ చేయడంలో ఎలాంటి తప్పు లేదంటూ కొందరు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని, ఇలా చేయడం చట్టప్రకారం శిక్షార్హమని చెప్పారు. ఈ వెబ్‌సైట్ల అక్రమ బెట్టింగ్, గేమింగ్ సైట్లకు యూజర్లను బలవంతంగా మళ్లిస్తున్నారని, వ్యక్తిగత డేటా కూడా దొంగతనానికి గురవుతోందని తెలిపారు. క్షుణ్ణంగా దర్యాప్తు చేసేందుకు వారం రోజుల కస్టడీ కోరుతున్నామని చెప్పారు.

**దమ్ముంటే పట్టుకోండని సవాల్**

వెబ్‌సైట్ బ్లాక్ చేస్తే 5 కోట్ల మందికి పైగా యూజర్ల సమాచారం తమ దగ్గర ఉందని రవి బెదిరింపులకు దిగిన విషయాన్ని సజ్జనార్ ప్రస్తావించారు. "వేరే దేశంలో ఉండి దమ్ముంటే పట్టుకొండి అని సవాల్ విసిరాడు. ఇప్పుడు ఎక్కడున్నారో చూడండి. తప్పు చేసిన వాళ్లు, చేస్తున్న వాళ్లు చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరు" అన్నారు. రవి బ్యాంక్ ఖాతాల్లో ఉన్న రూ.3 కోట్లు ఫ్రీజ్ చేశామని, మూడు మొబైల్ ఫోన్లు, మూడు ల్యాప్‌టాపలు, ఆరు సీపీయూలు, 10 బ్యాంకు పాస్‌బుక్‌లు, 35 వివిధ బ్యాంకులకు చెందిన చెక్‌బుక్‌లతో పాటు 34 బ్యాంకుల డెబిట్/క్రెడిట్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. అదనపు పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు, డీసీపీ దారా కవిత నేతృత్వంలో సైబర్ క్రైం యూనిట్ ఈ కేసును ఛేదించినట్లు తెలిపారు.

**ఇతర దేశాల్లో పౌరసత్వం**

"ఇమ్మడి రవి స్వస్థలం విశాఖ. బీఎస్సీ కంప్యూటర్స్ చదివాడు. ప్రహ్లాద్ వెల్లాల పేరుతో మహారాష్ట్రలో డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డులు తీసుకున్నాడు. ఏపీలో కూడా డ్రైవింగ్ లైసెన్స్ ఉంది. సినీరంగం అప్రమత్తమైఫిర్యాదు చేసినప్పుడు పోలీసులు అతడి వెంట పడ్డారు. భారత పౌరసత్వాన్ని వదిలి కరేబియన్ దీవుల్లో ఉన్న సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ దేశ పౌరసత్వం తీసుకున్నాడు. ఫ్రాన్స్‌లో ఉంటూ ?థాయ్‌లాండ్, దుబాయ్ వివిధ దేశాలు తిరిగేవాడు. 2019లో ఐ బొమ్మ ప్రారంభించాడు. 21 వేల సినిమాలను అమెరికా, స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్ సర్వర్లలో పెట్టాడు. 110 డొమైన్లను కొనుగోలు చేశాడు. వందల కోట్ల నగదు క్రిప్టో కరెన్సీ రూపంలో బదిలీ అయింది. రాకెట్‌లో ఉన్న మిగతా వాళ్లను కూడా బయటకు తీసుకువస్తాం" అని సీపీ సజ్జనార్ తెలిపారు. ఇతడిపై లోతైన దర్యాప్తు కోరుతూ సీబీఐ, ఈడీలకు లేఖలు రాస్తామన్నారు. ఐబొమ్మ నిర్వాకుల అరెస్ట్ తర్వాత కొంతమంది పోలీసులను కించపరుస్తూ సోషల్ మీడియాలో మీమ్స్ చేస్తున్నారని, వారిపై కూడా దృష్టి పెడతామని హెచ్చరించారు. పోలీస్ నెట్‌వర్క్ ద్వారా నిందితులను పట్టుకున్నామని, సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నట్లు తమకు ఎవరూ సహకరించలేదని చెప్పారు. సైబర్ క్రైం అదికారులను సీపీ సత్కరించి, రివార్డులు అందించారు.

**కష్టాన్ని దోచుకుంటే బాధగా ఉంటుంది: చిరు**

సినీ పరిశ్రమ మీద ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షల మంది ఆధారపడి బతుకుతున్నారని, వాళ్ల కష్టాన్ని దౌర్జన్యంగా దోచుకుంటుంటే బాధగా ఉంటుందని చిరంజీవి అన్నారు. ప్రజలు కూడా సినిమా తమదిగా భావించి, పైరసీకి దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. రాజమౌళి తీయబోయే సినిమాతో మన ఖ్యాతి ఖండాంతరాలకు విస్తరిస్తుందని చెప్పారు. అలాంటి సమయంలోనూ పైరసీ ముప్పు ఉండటం ఆందోళనకరమని అన్నారు.

**ఉచితం వెనుక పెద్ద ప్రమాదం: రాజమౌళి**

పోలీసులకు ఛాలెంజ్ విసిరిన నిందితుడు రెండు నెలల్లో అరెస్ట్ కావడం సినిమాలో సూపర్ హిట్ సన్నివేశంలా ఉందని దర్శకుడు రాజమౌళి అన్నారు. ఏదీ ఉచితంగా రాదని, ఒకవేళ అలా వస్తే దాని వెనుక పెద్ద ప్రమాదం పొంచి ఉంటుందని, అది చావు వరకూ తీసుకెళ్లే ప్రమాదం ఉందని చెప్పారు. పైరసీ సినిమాలను అడ్డం పెట్టుకుని ప్రజల వ్యక్తిగత సమాచారం విక్రయించి సంపాదిస్తున్నారని తెలిపారు. మీ పేరు, ఫోన్ నంబర్, ఆధార్ నంబర్, ఈ మెయిల్ ఐడీ ఉంటే చాలు సైబర్ నేరగాళ్లు మీ ఖాతా ఖాళీ చేయడం, బెదిరింపులకు పాల్పడటం ఇలా ఏదైనా చేయొచ్చని చెప్పారు. మన సమాచారం క్రిమినల్స్ చేతిలో పడటం వల్ల డబ్బులు పోవడమే కాదు ప్రాణాలు పోయే వరకూ వెళ్తోందన్నారు. పైరసీ వల్ల సినిమా వాళ్ల కన్నా చూసేవాళ్లే ఎక్కువ నష్టపోతున్నారని చెప్పారు. పైరసీని అడ్డుకునేందుకు త్వరలో సినీ పరిశ్రమ లేటెస్ట్ టెక్నాలజీని అందిపుచ్చుకోబోతోందని సురేశ్‌బాబు తెలిపారు. సజ్జనార్‌ను ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందించారు. "సినిమాలు విడుదలైన రోజునే ఇంటర్నెట్‌లో పోస్ట్ చేస్తున్న ముఠాల వల్ల పరిశ్రమ తీవ్రంగా నష్టపోతోంది. పైరసీముఠాలను కట్టడి చేయడం స్వాగతించదగ్గ పరిణామం" అన్నారు. బెట్టింగ్ యాప్స్‌ను నియంత్రించేందుకు సజ్జనార్ చేపట్టిన కార్యక్రమం అన్ని రాష్ట్రాల్లో కదలిక తెచ్చిందని ప్రశంసించారు.

**మీ దేశంలో సేవలు నిలిపివేస్తున్నాం**

రవి వద్ద ఉన్న పాస్‌వర్డ్‌ల సాయంతో ఐ బొమ్మ, బప్పం టీవీతో పాటు దానికి అనుబంధంగా ఉన్న 65 వెబ్‌సైట్లను పోలీసులు బ్లాక్ చేయించారు. వెబ్‌సైట్‌లో మీ దేశంలో మా సేవలు శాశ్వతంగా నిలిపి వేశామంటూ ప్రస్తుతం అందులో ప్రకటన కనిపిస్తోంది. "ఇటీవల మా గురించి మీకు తెలిసి ఉండవచ్చు లేదా మొదటి నుంచి మీరు మమ్మల్ని అభిమానిస్తూ ఉండవచ్చు, ఏది ఏమైనా మాసేవలు మీ దేశంలో శాశ్వతంగా నిలిపివేస్తున్నాం. మిమ్మల్ని నిరాశపరిచినందుకు క్షమాపణలు కోరుతున్నాం' అన్న సందేశం కనిపించింది.

# భారత ఉన్నత విద్యకు స్వర్ణయుగం

పరిశోధక విద్య విషయంలో దేశం గణనీయమైన పురోగతి సాధిస్తోంది. ఆరేళ్లలో విశ్వవిద్యాలుయాల పీహెచ్‌డీ ప్రవేశాల్లో ఏకంగా 21శాతం వృద్ధి కనిపిస్తోంది. అంటే 2019లో 97,947 ప్రవేశాల నుంచి 2025లో 1,18,556కి చేరుకుంది. ఇక పీహెచ్‌డీల సమర్పణ, అవార్డుల స్వీకరణ 49 శాతం పెరిగి 24,481కి ఎగబాకింది. వీటి ఫలితంగా పరిశోధన ప్రచురణలు మూడు రెట్లు వేగాన్ని సాధించి పేటెంట్ల సంఖ్య పెరుగుదలలో తోడ్పాటును అందిస్తోంది. నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) పదేళ్ల డేటా ఆధారంగా ప్రముఖ సర్వీస్ నెట్‌వర్క్ సంస్థ– కేపీఎంజీ చేసిన అధ్యయనంలో వెల్లడైన పలు ఆసక్తికరమైన అంశాలు ఇవీ...

**ప్రపంచ వాటా పెరుగుదల**

పరిశోధన కోసం దశాబ్ద కాలంగా సాగిస్తున్న కృషి పేటెంట్ల సంఖ్య పెరుగుదలతో స్పష్టంగా కనిపిస్తోంది. 2018%–%25 మధ్య విశ్వవిద్యాలయాలు, ఇంజనీరింగ్ సంస్థల ప్రచురణ వాల్యూమ్స్ 150 శాతం, ఫార్మసీ, మేనేజ్‌మెంట్‌లో 300 శాతం వృద్ధి చెందాయి. ఈ కాలంలోనే ప్రపంచ పరిశోధన ప్రచురణలలో భారతదేశ వాటా 3.5 శాతం నుంచి 5.2 శాతానికి దూసుకెళ్లింది. ఉన్నత విద్యా సంస్థల్లో పీహెచ్‌డీ అర్హత కలిగిన అధ్యాపకుల నేతృత్వంలో బోధన శాతం గణనీయంగా పెరిగింది. దీనితో దేశీయంగా పీహెచ్‌డీ ప్రవేశాలు, అవార్డుల స్వీకరణ గణాంకాలు గణనీయంగా పెరిగాయి.

**విద్యా నైపుణ్యం, బోధన నాణ్యతకు ప్రాధాన్యం..**

దేశంలోని అగ్రశ్రేణి సంస్థల్లో దాదాపు 60% పీహెచ్‌డీ అర్హత కలిగిన అధ్యాపకులు బోధన సాగిస్తున్నారు. తద్వారా పరిశోధన, విద్యా నైపుణ్యం, బోధనా నాణ్యతకు ప్రాధాన్యత పెరుగుతోంది. ఇక్కడ దేశంలోని టాప్ 100 ఉన్నత విద్యా సంస్థలలో పీహెచ్‌డీ అర్హత కలిగిన అధ్యాపకుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. మేనేజ్‌మెంట్ సంస్థలలో 90 శాతానికి పైగా, ఇంజనీరింగ్ కళాశాలుల్లో 80 శాతానికి పైగా పీహెచ్‌డీ అర్హత కలిగిన వారితో విద్యా బోధన కొనసాగుతోంది. కొన్ని అగ్రశ్రేణి సంస్థల్లోని వివిధ విభాగాల్లో 73 శాతానికి పైగా పీహెచ్‌డీ%–%అర్హత కలిగిన అధ్యాపకుల నియామకం కనిపిస్తోంది.

**ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ నిలువుటద్దం..**

దేశంలో ఏటా ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో దరఖాస్తు చేసుకునే విద్యాసంస్థల సంఖ్య పెరుగుతుండడం విశ్వవిద్యాలయం, ఉన్నత విద్యా సంస్థల బోధన నాణ్యత, వాటి సామర్థ్యానికి నిలువుటద్దం.
? ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో దరఖాస్తు చేసుకునే విద్యాసంస్థల సంఖ్య 2016లో 2,426 కాగా, 2025 నాటికి 217 శాతం పెరిగి 7,692కి చేరింది.
ఇక కళాశాలల విభాగంలో 401 శాతం అంటే 803 నుంచి 4,030వరకు సంస్థలు ర్యాంకుల కోసం పోటీపడే పరిస్థితి వచ్చింది. ర్యాంకింగ్స్ విషయంలో ఐఐఎస్‌సీ బెంగళూరు, జేఎన్‌యూ, ఐఐటీ మద్రాస్ వంటి ప్రభుత్వ సంస్థల ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నాయి. ఇక ఈ విషయంలో ప్రైవేటు వర్సిటీలు, ఉన్నత విద్యా సంస్థల గట్టి పోటీని ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉంది. విద్యా సంస్థల్లో నాణ్యత ప్రమాణాలకు సంబంధించి ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకులతో పాటు క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ కీలకం. ఈ విషయంలో తాజాగా భారత్ 54 సంస్థలతో నాల్గవ అత్యధిక ప్రాతినిధ్యం కలిగిన దేశంగా అవతరించింది.

# షేక్ హసీనాకు మరణశిక్ష

ఢాకా/న్యూఢిల్లీ

బంగ్లాదేశ్ విమోచన పోరాటంలో పాల్గొన్న స్వాతంత్ర్యసమరయోధుల వారసులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కేటాయింపుతో మొదలైన విద్యార్థుల ఉద్యమం చివరకు పదవీచ్యుత మహిళా ప్రధాని షేక్ హసీనాకు అంతర్జాతీయ నేరాల ట్రిబ్యూనల్ మరణశిక్ష విధింపునకు దారితీసింది. జూలై 15న విద్యార్థుల సారథ్యంలో ఉవ్వెత్తున ఎగసిన ఆందోళనలను ఉక్కుపాదంతో అణచివేసి 1,400 మంది మరణాలకు హసీనా కారణమయ్యారంటూ దాఖలైన కేసులో ఆమెకు మరణశిక్ష విధిస్తూ ట్రిబ్యునల్ సంచలన తీర్పు వెలువరిచింది.
ఈ మేరకు సోమవారం జస్టిస్ మొహమ్మద్ గులామ్ మోర్తుజా మజూందార్ సారథ్యంలోని ముగ్గురు సభ్యుల ప్రత్యేక ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. కోర్టు గతంలోనే ఆమె పారిపోయిన నేరుస్తురాలిగా ప్రకటించింది. మానవత్వానికి వ్యతిరేకంగా ఆమె నిర్దయగా ఆదేశాలు జారీచేసి భద్రతబలగాల సాయంతో ఉద్యమాన్ని అణిచివేశారని, వందల మంది మరణాలకు ప్రధాన బాధ్యురాలు అని ప్రభుత్వం అందించిన సాక్ష్యాధారాలతో రూఢీ అయిందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. వందల మరణాలకు, ఉద్యమాన్ని అణచివేత వ్యూహాలకు కర్త, కర్మ, క్రియ హసీనాయే. ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమం చేస్తున్న విద్యార్థులపైకి ఆమెకు చెందిన పార్టీ కార్యకర్తలు విచక్షణారహితంగా దాడులకు తెగబడేలా ఆమె రెచ్చగొట్టే ప్రకటనలు ఇచ్చారు. దాడులు చేస్తున్న వారిని ఏమాత్రం కట్టడిచేయకుండా ఆమె మానవత్వానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకున్నారు.
నిరసనబాటపట్టిన వేలాది మంది విద్యార్థులపై మారణాయుధాలు, హెలికాప్టర్లతో దాడులు చేయించారు" అని ధర్మాసనం తన తీర్పులో పేర్కొంది. ఉద్యమకారులపై విచక్షణారహితంగా కాల్పులు జరపడం వంటి ఘటనలతో ప్రత్యక్ష సంబంధం ఉన్న నాటి హసీనా ప్రభుత్వంలో హోం మంత్రి అసదుజ్జమాన్ ఖాన్‌కు సైతం కోర్టు మరణశిక్షను ఖరారుచేసింది. మాజీ పోలీస్ ఉన్నతాధికారి, ఇన్‌స్పెక్టర్ జనరల్ చౌదరి అబ్దుల్లా అల్%–%మమూన్‌కు ఐదేళ్ల శిక్ష విధించింది. ఆమెను అప్పగించాలన్న తాత్కాలిక సర్కార్ గత ఏడాది ఆగస్ట్ 5న దేశం నుంచి పారిపోయి ఢిల్లీలో ఆశ్రయం పొందుతున్న అవామీ లీగ్ పార్టీ అధినేత్రి హసీనాను తమకు అప్పగించాలని భారత్‌ను బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం కోరింది. ఈ మేరకు బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ సోమవారం ఒక ప్రకటన విడుదలచేసింది. " భారత్‌కు పారిపోయిన హసీనా, అసదుజ్జమాన్ ఖాన్ కమాల్‌లను వెంటనే బంగ్లాదేశ్ ఉన్నతాధికారులకు అప్పగించండి. గతంలో మన రెండు శాల మధ్య కుదిరిన ద్వైపాక్షిక ఒడంబడికను గౌరవించాల్సిందే. కోర్టు తీర్పుతో దోషులుగా నిర్ధారణ అయిన ఖైదీలను మాకు భారత ప్రభుత్వం అప్పగించాలి.
దోషులు అని తేలాకకూడా వాళ్లను ఆశ్రయం కల్పించడం స్నేహపూర్వక చర్య అనిపించుకోదు. ఇలాంటి ధోరణి న్యాయబద్ధంకాదు" అని బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ ఆ ప్రకటనలో పేర్కొంది. "ఈ మేరకు మరోసారి భారత్‌కు అధికారికంగ లేఖ రాస్తాం. ఊచకోత కారకులకు ఇంకా ఆశ్రయం కల్పిస్తామని భారత్ మొండికేస్తే రెండుదేశాల మధ్య విరోధం పెరుగుతుంది" అని ప్రభుత్వ న్యాయ సలహాదారు అసిఫ్ నజ్రుల్ స్పష్టంచేశారు. దీనిపై భారత్ స్పందించింది. బంగ్లాదేశ్ ప్రజల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తామని భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటన విడుదలచేసింది.

**తీర్పు తర్వాత పలు చోట్ల ఘర్షణలు**

తమ పార్టీ చీఫ్ హసీనాకు మరణశిక్ష ఖరారుచేస్తూ తీర్పు వెలువడటంతో అవామీ లీగ్ పార్టీ కార్యకర్తలు రెచ్చిపోయారు. దేశవ్యాప్తంగా కీలక నగరాలు, పట్టణాల్లో ఆందోళనకు దిగారు. దీంతో పలు చోట్ల ఘర్షణలు జరిగాయి. ఆపద్ధర్మ ప్రభుత్వ అనుకూల వర్గాలు సైతం రోడ్లమీదకొచ్చాయి. ఢాకాలో హసీనా తండ్రికి చెందిన భవనాన్ని కూల్చేందుకు యత్నించగా పోలీసులు బాష్పవాయుగోళాలు ప్రయోగించారు. లాఠీచార్జ్ చేసి నిరసనకారులను చెదరగొట్టారు.

**ఉక్కు మహిళ నుంచి మరణశిక్ష దాకా..**

1947 సెప్టెంబర్ 28వ తేదీన నాటి తూర్పు పాకిస్తాన్‌లో హసీనా జన్మించారు. ఈమె తండ్రి షేక్ ముజిబుర్ రెహ్మాన్ 1971లో బంగ్లాదేశ్ విమోచన కోసం పోరాడి తర్వాత బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం సిద్దించేలా కృషిచేవారు. తర్వాత బంగ్లాప్రజలు ఆయనను జాతిపితగా కీర్తించారు. ఢాకా యూనివర్సిటీలో ఈమె చదువుకున్నారు. 1968లో అణుశాస్త్రవేత్త ఎంఏ వాజెద్ మియాను పెళ్లాడారు. 1975లో సైనిక తిరుగుబాటు వేళ తండ్రి, తల్లి, ముగ్గురు సోదరులు, ఇతర కుటుంబసభ్యులు హత్యకు గురయ్యారు.
ఈ హత్యోదంతం తర్వాత ఈమె దేశ రాజకీయాల్లో అడుగుపెట్టారు. అప్పటికే దివంగత దేశాధ్యక్షుడు జివుర్ రెహ్మాన్ భార్య ఖలీదా జియా రాజకీయ ప్రత్యర్థిగా ఉన్నారు. వీరిద్దరినీ బంగ్లాదేశ్ రాజకీయాల్లో పోరాడే బేగమ్‌లు అని పిలిచేవారు. 1996లో హసీనా తొలిసారిగా ప్రధానమంత్రి అయ్యారు. 2001లో ఓడినా 2008లో మళ్లీ పీఠం అధిరోహించారు. స్వాతంత్ర్య సమరయోధుల వారసులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో కోటా అంశం గతేడాది చిలికిచిలికి గాలివానగా, విద్యార్థి మహోద్యమంగా మారడంతో హసీనా ప్రభుత్వం కూలిపోయింది. అప్పటి నుంచి ఆమె ఢిల్లీలోనే రహస్య జీవితం గడుపుతున్నారు.

**చట్టానికి ఎవరూ అతీతులు కారు**

తీర్పును స్వాగతిస్తూ యూనస్ వ్యాఖ్య

ఢాకా: హసీనాకు పడిన మరణశిక్షను ముహమ్మద్ యూనస్ సారథ్యంలోని తాత్కాలిక ప్రభుత్వం గట్టిగా సమర్థించింది. తీర్పును స్వాగతిస్తున్నట్లు యూనస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. " ఈరోజు బంగ్లాదేశ్ వ్యాప్తంగా, దేశానికి ఆవల సైతం ప్రతిధ్వనించేలా దేశ న్యాయస్థానాలు అత్యంత స్పష్టమైన సందేశానిచ్చాయి. అధికారంలో ఉన్నా, లేకున్నా చట్టానికి ఎవరూ అతీతులు కారు అనే ప్రాథమిక సూత్రం ఇక్కడ వర్తిస్తుందని న్యాయస్థానం మరోసారి గుర్తుచేసింది. గత జూలై, ఆగస్టులో ఉద్యమం వేళ ప్రాణాలు కోల్పోయిన, వేధింపులకు గురైన, ఇప్పటికీ మనోవ్యథను భరిస్తున్న విద్యార్థుల కుటుంబాలకు న్యాయం జరిగేలా కోర్టు తీర్పు వెలువడింది. ఏళ్ల తరబడి కొనసాగిన అణిచివేతతో పెళుసుబారిన ప్రజాస్వామ్య పునాదుల పునరుద్ధరణకు మేం కృషిచేస్తాం" అని యూనస్ వ్యాఖ్యానించారు.

**ఆటోమొబైల్ విడి భాగాలు**

హసీనాపై మోపిన కీలక ఆరోపణలు

1. హత్య, హత్యాయత్నం, నిరసనకారులను చిత్రహింసలకు గురి చేయడం. విద్యార్థులపై దాడులను ప్రోత్సహించడం, దాడులను ఏమాత్రం అడ్డుకోకపోవడం
2. హెలికాప్టర్లు, డ్రోన్ల సాయంతో నిరాయుధ విద్యార్థులపైకి మారణాయుధాలతో సైన్యం దాడిచేసేలా ఆదేశాలు ఇవ్వడం
3. రంగ్‌పూర్‌లో బేగమ్ వర్సిటీ విద్యార్థి అబూ సయీద్‌ను అత్యంత దారుణంగా చంపేయడం
4. ఆగస్ట్ 5న ఛంకార్‌పూర్‌లో ఆరుగురిని హత్యచేయడం, విద్యార్థులపై దాడి చేయాలని ప్రసంగాలు ఇవ్వడం
5. ఆగస్ట్ 5న అషులియాలో ఆరుగురు విద్యార్థులపై బుల్లెట్ల వర్షం కురిపించడం, తర్వాత ఆధారాల్లేకుండా తగలబెట్టడం రాజకీయ ప్రేరేపిత తీర్పు ఇది

**తీర్పుపై ఘాటుగా స్పందించిన హసీనా**

తీర్పుపై 78 ఏళ్ల హసీనా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "ఇది పూర్తిగా రాజకీయ ప్రేరేపిత తీర్పు. ప్రజాతీర్పు పొందని ఎన్నికల్లో గెలవని ఒక అనామిక ప్రభుత్వం ఒత్తిడితో వెల్లడైన తీర్పు ఇది. ప్రస్తుత ప్రభుత్వంలో తీవ్రస్థాయి భావజాలం ఏ స్థాయిలో తీర్పు కళ్లకుకడుతోంది. తీర్పు పూర్తిగా పక్షపాతధోరణితో, రాజకీయ కక్షతో వెలువర్చారు. ప్రజాస్వామ్యయుతంగా ప్రధానిగా ఎన్నికైన నన్ను, అవామీ లీగ్ రాజకీయశక్తిని నిర్వర్యీంచేసే కుట్ర ఇది. పారదర్శకంగా కేసు నడవని, సాక్ష్యాధారాలను పరిశీలించని ఇలాంటి ట్రిబ్యునళ్లు ఇచ్చిన తీర్పులకు నేను అస్సలు భయపడను. మొహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వం తమ చేతగానితనాన్ని ఈ తీర్పును సాకుగా చూపి అస్తవ్యస్తపాలనను అద్భుతంగా ఉందని చెప్పుకునే దుస్సాహసంచేస్తోంది" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# శబరిమలలో భారీ వర్షాలు.. అయ్యప్ప భక్తులకు అలర్ట్!

**తిరువనంతపురం:** శబరిమలలో ఇవాళ, రేపు భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. కొట్టాయం, ఇడుక్కి, అలప్పుజా, పతనం తిట్ట, కొల్లాం, తిరువనంతపురం జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ శబరిమల యాత్ర ప్రాంతంతో సహా మొత్తం ఆరు ఇతర జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావమే ఈ భారీ వర్షాలకి కారణం అని వాతావరణ శాఖ తెలిపింది. అందువల్ల ఈ రోజు, రేపు శబరిమల సన్నిధానం, పంప, నీలక్కల్ తదితర ప్రాంతాల్లో ఉరుములతో కూడిన భారీ వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

ఆయా ప్రాంతల్లో తప్పనిసరిగా..

సన్నిధానం, పంబా, నీలక్కల్‌లలో ఇవాళ, రేపు 7 సెం.మీ నుంచి 11 సెం.మీ వరకు వర్షం పడే అవకాశం ఉంది
అలర్ట్ జారీ చేయబడిన జిల్లాల్లో 24 గంటల్లో 64.5 మిమీ నుంచి 115.5 మిమీ వరకు భారీ వర్షం కురిసే అవకాశం ఉంది.



అయ్యప్ప భక్తులకు భద్రతా సూచనలు

భారీ వర్ష హెచ్చరిక నేపథ్యంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ యాత్రికులకు ప్రత్యేక హెచ్చరిక సూచనలు జారీ చేసింది. కొండచరియలు విరిగిపడటం, బురదజల్లులు, పర్వత వరదలకు గురయ్యే ప్రాంతాలలో నివసించేవారు, అలాగే నదుల వెంబడి, ఆనకట్టల దిగువన నివసించేవారు అధికారుల సూచనల మేరకు వెంటనే సురక్షిత ప్రదేశాలకు తరలివెళ్లాలని విపత్తు నిర్వహణ అథారిటీ సూచించింది.

**ప్రయాణ ప్యాకేజీలు టూర్లు**

విపత్తు సంభవించే ప్రాంతాల్లో నివసించేవారు పగటిపూట సమీపంలోని సహాయ శిబిరాలకు తరలి వెళ్లాలి. వాటి సమాచారం కోసం ప్రజలు స్థానిక స్వపరిపాలన, రెవెన్యూ అధికారులను సంప్రదించవచ్చు.
బలమైన గాలులు వీచే అవకాశం ఉన్నందున, భద్రత లేని ఇళ్లు లేదా బలహీనమైన పైకప్పులు ఉన్న ఇళ్లలో నివసించేవారు చాలా జాగ్రత్తగా ఉండాలి.
వర్షపు రోజుల్లో అనవసరమైన ప్రయాణాలు, పర్వతారోహణను నివారించాలి.
శబరిమల దర్శనానికి వచ్చే భక్తులు వాతావరణ సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి. అలాగే భద్రతాధికారుల సూచనల మేరకు ప్రయాణాన్ని కొనసాగించాల్సి ఉందన స్పష్టం చేసింది కేరళ రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ.

## ఉగ్ర నెట్‌వర్క్‌కు 'మేడమ్ సర్జన్'



దిల్లీలో ఎర్రకోట సమీపంలో పేలుడు ఘటనపై దర్యాప్తు సంస్థలు ముమ్మర దర్యాప్తు చేస్తున్నాయి ఈ నేపథ్యంలో మేడమ్ సర్జన్, డీ–6 వంటి పదాలు వెలుగులోకి వచ్చాయి. నిషేధిత జైషే మహ్మద్, అన్సార్ గజ్‌వత్ ఉల్ హింద్ ఉగ్ర సంస్థలతో సంబంధమున్న 43 ఏళ్ల 'మేడమ్ సర్జన్' షాహిన్ షాహిద్ ఉగ్రనెట్‌వర్క్‌లో కీలకంగా వ్యవహరించింది. ఈ నెట్‌వర్క్ ఆరు నగరాలు లక్ష్యంగా డీ–6 మిషన్‌కు ప్లాన్ చేసిందని విచారణలో భాగంగా అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. ఏఏ నగరాలను లక్ష్యంగా చేసుకోవాలి, నియామక వ్యూహాలు, డబ్బు తరలింపు, రహస్య పద్ధతిలో సమాచార మార్పిడి వంటి ప్లాన్స్ బయటకువస్తున్నాయి. జమ్మూకశ్మీర్, ఫరీదాబాద్‌లో అరెస్టు చేసిన ఉగ్ర అనుమానితులను విచారించగా ఇవన్నీ వెలుగులోకి వస్తున్నాయి.
అధికారిక వర్గాల ప్రకారం.. ఫరీదాబాద్‌లో అరెస్టయిన షాహిన్.. టెర్రర్ మాడ్యూల్ కు కీలక వ్యక్తి. ఆమె నుంచి స్వాధీనం చేసుకున్న డైరీలు, డిజిటల్ ఫైల్స్ ఇప్పుడు ముఖ్యమైన ఆధారాలుగా మారాయి. డిసెంబరు 6న భారీ కుట్ర చేసేందుకు ఈ నెట్‌వర్క్ ప్లాన్ చేసినట్లు వాటిని బట్టి తెలుస్తోంది. ఎర్రకోట పేలుడు బాంబర్ ఉమర్ నబీ, డాక్టర్ ముజమ్మిల్ షకీల్, షాహిన్ ఈ మాడ్యూల్‌లో భాగం. వీరికి జైషే మహ్మద్‌తో సంబంధాలు ఉన్నాయి.
విచారణలో భాగంగా షాహిన్ ఖాతాలను ఆడిట్ చేస్తున్నారు. దిల్లీ, కాన్పుర్, లఖ్‌నవూలో ఉన్న ఏడు బ్యాంక్ ఖాతాలను పరిశీలిస్తున్నారు. ఆమె అనూహ్యంగా మిస్ అయ్యే వరకు జీఎస్‌వీఎం మెడికల్ కాలేజ్‌లో పనిచేసింది. ఆ సమయంలో ఆమె ప్రవర్తన ఎలా ఉండేదనే దానిపైనా ఆరా తీస్తున్నారు.

**ఉగ్ర నియామకాల్లో కొత్త ఎత్తుగడలు**

షాహిన్ మృధు స్వభావి అని ఆమెతో పనిచేసినవారు చెప్పారు. విడాకుల బాధ నుంచి బయటపడేందుకు ఇబ్బందిపడేదన్నారు. ఇంటివద్ద చూసుకోవడానికి ఎవరూ లేకపోతే.. తన చిన్న బిడ్డను తీసుకొని విధులకు హాజరయ్యేదని వెల్లడించారు. క్యాంపస్ హౌస్‌లో నివసించిన ఆమెకు అందరితో మంచి సంబంధాలు ఉండేవని తెలుస్తోంది. 2013లో అనూహ్యంగా తన విధులకు తాత్కాలిక విరామం ఇచ్చిన ఆమె.. 2014లో తిరిగివస్తానని వెళ్లిపోయింది. తర్వాత మళ్లీ ఎప్పుడూ రాలేదని దర్యాప్తులో వెల్లడైంది. ఆమె ఇచ్చిన రిజిస్టర్ చిరునామా సరైందని కాదని 2016లో అధికారులు గుర్తించారు. 2021లో ఆమెను అధికారికంగా విధుల నుంచి తప్పించారు.

**ఆ పర్యటనలో గ్రీన్ సిగ్నల్..**

ఇక, టెర్రర్ మాడ్యూల్‌లోని సభ్యులు ఐఎస్ఐ హ్యాండ్లర్ ఉకాసాను కలిసేందుకు తుర్కియేలో పర్యటించారని తెలుస్తోంది. ఉకాసా అంటే అరబిక్‌లో స్పైడర్. ఫరీదాబాద్ మాడ్యూల్, ఉగ్రసంస్థ జైషే మహ్మద్‌తో పాటు అన్సర్ ఘజ్‌వత్–ఉల్ హింద్ అనే సంస్థల నిర్వాహకులకు ఈ ఉకాసాతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఆన్‌లైన్ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌లో డాక్టర్ ఉమర్‌తో పాటు అతడి సహచరులు ఈ ఉకాసా హ్యాండ్లర్‌తో సంభాషించినట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. డాక్టర్ ఉమర్ (%ణతీ ఖఝతీ ఖఅ చీఖఎఱ%)తో సహా పలువురు 2022లో తుర్కియేలో పర్యటించినట్లు అధికారులు గుర్తించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అంకారాలో వారు రెండు వారాలు ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ హ్యాండ్లర్ కూడా అంకారాలో ఉన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ పర్యటనలో డిసెంబర్ 6 దాడికి గ్రీన్ సిగ్నల్ లభించినట్లు తెలుస్తోంది.


## ఎస్పీ నేత ఆజంఖాన్‌కు ఏడేళ్ల జైలు

### డబుల్ పాన్ కార్డు కేసులో ఆయన కుమారుడికి కూడా

రాంపూర్

డబుల్ పాన్ కార్డు కేసులో సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) సీనియర్ నేత ఆజంఖాన్, ఆయన కుమారుడు అబ్దుల్లా ఆజంలను ప్రత్యేక ప్రజా ప్రతినిధుల కోర్టు దోషులుగా తేల్చింది. అబ్దుల్లా ఆజం అసలు పుట్టిన తేదీ 1993 జనవరి 1వ తేదీ కాగా, ఆయన 2017 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి వయసు అడ్డంకిగా మారింది. దీంతో అప్పటికే ఉన్న పాన్ కార్డును పక్కనపెట్టి.. 1990 సెప్టెంబరు 30న జన్మించినట్లు తప్పుడు పత్రాలు చూపి మరో పాన్ కార్డు తీసుకున్నారు. ఆ ఎన్నికల్లో పోటీ చేసిన ఆయన గెలుపొందారు. దీనిపై బీజేపీ నేత ఆకాశ్ సక్సేనా 2019లోనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. అబ్దుల్లా ఎన్నికల అఫిడవిట్‌లో తప్పుడు పాన్ నంబర్ ఇచ్చారని.. ఆజంఖానే తన కొడుకును ఎలాగైనా ఎన్నికల్లో పోటీ చేయించేందుకు కుట్ర చేశారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇక 77 ఏళ్ల ఆజంఖాన్‌పై భూకబ్జా, అవినీతి, మోసం, మేకల దొంగతనం వంటి మొత్తం 84 కేసులున్నాయి.

## పాతాళంలో దాక్కున్నా వేటాడతాం



న్యూఢిల్లీ

దేశ రాజధాని ఢిల్లీలో పేలుడు ఘటనతో ప్రమేయం ఉన్న ముష్కరులను పాతాళంలో దాగినా వెతికి పట్టుకుంటామని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా గట్టి వార్నింగ్ ఇచ్చారు. చేసిన నేరానికి కఠిన శిక్ష పడేలా చేస్తామన్నారు. ఫరీదాబాద్‌లోని సోమవారంనాడు జరిగిన నార్తర్న్ జోన్ కౌన్సిల్ 32వ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేసేందుకు కేంద్రం కృతనిశ్చయంతో ఉందని చెప్పారు.

**మరో కుట్రదారు అరెస్టు**

ఢిల్లీలోని ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన పేలుడుకు సంబంధించి జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా క్వాజిగుండ్‌కు చెందిన మరో వ్యక్తిని ఎన్ఐఏ సోమవారంనాడు అరెస్టు చేసింది. నిందితుని జసిర్ బిలాల్ వానీ అలియాస్ డేనిష్‌గా గుర్తించింది. సూసైడ్ బాంబర్ డాక్టర్ ఉమర్ ఉన్ నబీకి వానీ సన్నిహితంగా ఉంటూ అతనికి టెక్నికల్ సపోర్ట్ ఇచ్చాడని, దాడి వ్యూహరచనలో కీలకంగా వ్యవహరించాడని ఎన్ఐఏ గుర్తించింది. ఢిల్లీలో పేలుడుకు ఘటనకు ముందు డ్రోన్లను మెరుగుపరచడం, రాకెట్ల తయారీకి అతను ప్రయత్నం చేసినట్టు అధికారులు చెబుతున్నారు. వానీని విచారించి మరిన్ని వివరాలు రాబట్టేందుకు ఎన్ఐఏ కార్యాలయానికి తీసుకువచ్చారు. నవంబర్ 10వ తేదీ సాయంత్రం లాల్‌ఖిలా మెట్రో స్టేషన్ సమీపంలో హ్యుండాయ్ ఐ20 కారులో శక్తివంతమైన పేలుడు సంభవించి 15 మంది ప్రాణాలు కోల్పోగా, పలువురు గాయపడ్డారు. పలు వాహనాలు మంటల్లో కాలిపోయాయి. ఈ కేసు దర్యాప్తు బాధ్యతను ఎన్ఐఏకి కేంద్రం అప్పగించింది.




## భీమ్లానాయక్ భామతో బాలకృష్ణ స్టెప్పులు..

# అఖండ 2 నుంచి జాజికాయ సాంగ్ ఆన్ ది వే

టాలీవుడ్ హిట్ కాంబినేషన్స్‌లో టాప్‌లో ఉంటారు బాలకృష్ణ బోయపాటి శీను ఈ ఇద్దరి కలయికలో వస్తోన్న సీక్వెల్ ప్రాజెక్ట్ అఖండ 2 తెలుగుతోపాటు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఎస్ థమన్ అండ్ బాలయ్య టీం మ్యూజికల్ ప్రమోషన్స్ షురూ చేసింది. తాజాగా మేకర్స్ అఖండ 2 సెకండ్ సింగిల్ జాజికాయ జాజికాయను నవంబర్ 18న లాంచ్ చేస్తున్నట్టు ప్రకటించారు. వైజాగ్‌లోని జగదాంబ థియేటర్‌లో సాయంత్రం 5 గంటల నుంచి సాంగ్ లాంచ్ ఈవెంట్ జరుగనుంది. ఈ పాటలో భీమ్లానాయక్ ఫేం సంయుక్తామీనన్ బాలకృష్ణతో కలిసి డ్యాన్స్ చేయనుంది. ఈ పాట సినిమాకే హైలెట్‌గా నిలిచిపోయేలా కలర్‌ఫుల్‌గా ఉండబోతున్నట్టు సాంగ్ లుక్ పోస్టర్ క్లారిటీ ఇచ్చేస్తుంది. ఇప్పటికే లాంచ్ చేసిన అఖండ 2 టీజర్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఇక సీక్వెల్‌లో ఫస్ట్ పార్టుకు మించిన స్కోర్ గూస్ బంప్స్ తెప్పించేలా ఉండబోతుందని ఇప్పటివరకు థమన్ షేర్ చేసిన అప్‌డేట్స్ చెబుతున్నాయి. అఖండ 2ను 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

# ఘట్టమనేని వారసుడి ఫస్ట్ సినిమా.. హీరోయిన్‌ను ప్రకటించిన మేకర్స్

ఘట్టమనేని వారసుడు జయకృష్ణ ( ఘట్టమనేని రమేశ్‌బాబు తనయుడు)కు జోడీగా బాలీవుడ్ హీరోయిన్ రవీనా టాండన్ కుమార్తె రాషా టాండానీ నటిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. 'ఆర్ఎక్స్ 100, మంగళవారం' చిత్రాల దర్శకుడు అజయ్ భూపతి ఈ ప్రాజెక్ట్ గురించి కొద్దిరోజుల క్రితమే ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, తాజాగా హీరోయిన్ పోస్టర్‌ను ఆయన షేర్ చేశారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను వైజయంతి మూవీస్‌తో అశ్విని దత్ సమర్పిస్తున్నారు. చందమామ కథలు బ్యానర్‌పై పి. కిరణ్ నిర్మిస్తున్నారు. బాలీవుడ్‌లో అజయ్ దేవగన్ చిత్రం 'అజాద్'లో ఓ కీలకపాత్రలో నటించి, మెప్పించిన రాషా టాండన్ ఇప్పుడు టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తుంది. త్వరలో షూటింగ్ ప్రారంభం కానుంది. ఎమోషనల్ లవ్ స్టోరీతో అజయ్ భూపతి ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. జయకృష్ణ, రషా టాండన్ కాంబినేషన్ వెండితెరపై ఎలా ఉంటుందో చూడాలంటే కొంత కాలం ఆగాల్సిందే.




## ఆకట్టుకునేలా 'దండోరా' టీజర్

రీసెంట్ టైంలో తెలంగాణ బ్యాక్ డ్రాప్ స్టోరీతో చాలా సినిమాలు వస్తున్నాయి. అలాంటి మరో మూవీ 'దండోరా'. శివాజీ, బిందుమాధవి, నవదీప్, రవికృష్ణ, నందు తదితరులు కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రం.. డిసెంబరు 25న థియేటర్లలోకి రానుంది. ఇప్పటినుంచే ప్రమోషన్ మొదలుపెట్టేశారు. అడివి శేష్ చేతుల మీదుగా ఇప్పుడు టీజర్ రిలీజ్ చేశారు. తెలంగాణలోని ఓ పల్లెలో ఒకరు చనిపోతారు. తర్వాత ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి? చివరకు ఏమైందనేదే స్టోరీలా అనిపిస్తుంది. గతంలో ఇలానే చావు చుట్టూ జరిగే కథతో 'బలగం' తీశారు. అది ఓవైపు కామెడీగా సాగుతూనే చివరలో ఎమోషనల్ చేసింది. 'దండోరా' మాత్రం సీరియస్ డ్రామాలా అనిపిస్తుంది. అలానే ఇందులో ప్రేమకథ, వేశ్య స్టోరీ, సర్పంచ్ స్టోరీ లాంటి ఉపకథలు కూడా కనిపించాయి.





# ఇక ఊరుకునేది లేదు..

స్టార్ కిడ్ మంచు లక్ష్మి చేసింది తక్కువ సినిమాలే అయినప్పటికీ ఇండస్ట్రీకి చెందిన వారందరితో పరిచయాలున్నాయి. ప్రగ్యా జైస్వాల్, రకుల్ ప్రీత్‌సింగ్ వంటి హీరోయిన్లతో పాటు మరికొందరు ఈమెకు క్లోజ్ ఫ్రెండ్స్ అన్న విషయం తెలిసిందే. నిత్యం వెకేషన్లకు వెళ్తూ ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తుంటారు. అవి కాస్త సోషల్ మీడియాలో అతి తక్కువ సమయంలోనే వైరల్ అవుతుంటాయి. కానీ గత కొద్ది కాలంగా ఈ ముగ్గురు ఎవరి లైఫ్‌లో వాళ్లు ఫుల్ బిజీగా ఉండటం వల్ల ట్రిప్పులకు వెళ్లడం లేదు. ఇటీవల ఒకేచోట కనిపించిన దాఖలాలు కూడా లేవు. దీంతో వీరి మధ్య గొడవలు వచ్చినట్లు పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈక్రమంలో.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో భాగంగా మంచు లక్ష్మి రకుల్‌కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇవ్వాల్సిన సమయం వచ్చిందని చెప్పింది. "మా ఇద్దరి జీవితాల్లోనూ చాలా మార్పు వచ్చింది. నేను ముంబైకి మకాం మార్చాను. రకుల్ పెళ్లి చేసుకుని ఎంజాయ్ చేస్తోంది. మా ఇద్దరి జీవితాల్లో మార్పు సహజం. నాకంటే రకుల్ పూర్తిగా మారిపోయింది. చిన్న ప్లాన్‌ను అయినా తన భర్తకు చెప్తుంది. నేను జాకీని అడిగి చెప్తా అంటుంది. ఎప్పుడూ ఏం అడిగినా పదే పదే ఆమె భర్తకు చెప్పాలని చెప్తుంది. ఇది కొత్తగా పెళ్ళైన వారిలో కనిపించే విషయం కాబట్టి మరో ఏడాది పాటు ఓపికపడతాను. ఆ తర్వాత ఖచ్చితంగా స్ట్రాంగ్‌గానే దండిస్తా. వార్నింగ్ కూడా ఇస్తాను" అని సరదాగా చెప్పింది.



## శివ వైబ్స్ రీక్రియేట్ చేస్తున్న నాగార్జున.. ఇంతకీ ఏం ప్లాన్ చేస్తున్నాడేంటి?

అక్కినేని నాగార్జున నటించిన ఐకానిక్ మూవీ శివ ఇటీవలే గ్రాండ్‌గా రీరిలీజ్ అయిన విషయం తెలిసిందే. రీరిలీజ్‌లో సూపర్ రెస్పాన్స్ రాబట్టుకుంది శివ. ఇక మరోసారి శివ సినిమా నాటి వైబ్స్ క్రియేట్ చేస్తున్నాడు నాగార్జున. చైన్ బ్రాస్‌లెట్‌ను అరచేతిలో మడిచి పట్టుకున్న నాగార్జున బ్లాక్ డ్రెస్‌కు మ్యాచ్ అయ్యే గాగుల్స్‌తో స్టైలిష్‌గా రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌పై కూర్చొని కెమెరాకు ఫోజులిచ్చాడు. '1989 నాటి కాలం నుండి 2025 వరకు%ా% అతడి తేజస్సు సున్నితంగా గాలిలా ప్రయాణిస్తుంది అయినప్పటికీ అతడి చరిష్మా శాశ్వతమైనది.. సొగసైనది..మరపురానిది..' అనే క్యాప్షన్‌తో పోస్ట్ చేసిన తాజా స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఆరు పదుల వయస్సు దాటినా కుర్ర హీరోలకు ఏ మాత్రం తగ్గేదేలే అంటూ తాజా స్టిల్స్‌తో చెప్పకనే చెప్పేస్తున్నాడు నాగార్జున. ఈ ఏడాది కుబేర, కూలీ సినిమాలతో సూపర్ హిట్స్ అందుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగార్జున. నాగార్జున ప్రస్తుతం కెరీర్‌లో ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచిపోయే 100వ ప్రాజెక్ట్‌పై వర్క్ చేస్తున్నాడు. ఈ చిత్రాన్ని తమిళ దర్శకుడు రా కార్తీక్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ మూవీని నాగార్జున 2026 మే నెలలో సమ్మర్ కానుకగా అభిమానుల ముందుకు తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నట్టు ఇప్పటికే వార్తలు రాగా.. నాగార్జున టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.